RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,211 | పేజీలు -12 | బుధవారం - 26 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-




## దేశంలో విభిన్న వాతావరణం.. ఉత్తరాదిన భారీ వర్షాలు, దక్షిణాదిన పొడి వాతావరణం

ఉత్తర, తూర్పు రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో భారీ వర్షాలు
దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో వారం పాటు పొడి వాతావరణం
ఝార్ఖండ్‌పై అల్పపీడనం ప్రభావంతోనే ఈ మార్పులు
బీహార్, యూపీ, మధ్యప్రదేశ్‌కు అతి భారీ వర్ష సూచన
ఢిల్లీలో మరో మూడు రోజులు తేలికపాటి జల్లులు

### సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది...

# మనం చెక్ పెట్టకపోతే ఎలా?

### ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి... అంతా ఇన్‌స్టాగ్రామ్‌లో నడుస్తోంది

- సాంకేతికతను ఉపయోగించుకోకపోతే అవుట్‌డేట్ అవుతారు
- రూ.100 కోట్లకు ఎకరం అమ్మి సంకలు గుద్దుకున్నారు... నేను రూ.260 కోట్లకు అమ్మా
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్: ఇది జెన్‌జీ యుగమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకుని వినియోగించుకోకపోతే కాలం చెల్లినవారవుతారని (అవుట్‌డేట్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'సోషల్ మీడియా విస్తృతంగా వ్యాపిస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి. ఇప్పుడు యువత ఇన్‌స్టాగ్రాంలో హల్‌చల్ చేస్తోంది. మనం కూడా ఆ బాట పట్టాలి. ఇన్‌స్టాగ్రాం ఖాతాలు తెరిచి ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయాలి' అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మిగతా 2 లో

### ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ..

# కులగణనపై కీలక సూచన

### కులగణన విధానంపై ఖర్గే, రాహుల్ అభ్యంతరం

- ప్రధాని మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ
- ఓపెన్ ఎండెడ్ విధానంతో కులాల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం
- కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని డిమాండ్
- తెలంగాణ, బిహార్ సర్వేల తరహాలో జాబితా రూపొందించాలని సూచన




ఢిల్లీ: కులగణనలో వివరాల సేకరణ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ మిగతా 2 లో

### రాజకీయ 'రిటైర్మెంట్'పై గడ్కరీ వ్యాఖ్యలు? క్లారిటీ ఇచ్చిన కార్యాలయం




తన వ్యాఖ్యలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించిన నితిన్ గడ్కరీ
అవి రాజకీయాలకు సంబంధించినవి కావని స్పష్టం చేసిన ఆయన కార్యాలయం
ఓ సేవా కార్యక్రమంలో కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాలని వ్యాఖ్య

### సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

# ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!

- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు మిగతా 2 లో




### సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తాం

కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో ఎవరి వాదన వారిదే
అక్టోబరు 31 వరకు అవసరమైన 47 టీఎంసీలు కేటాయించాలన్న ఏపీ ఈఎన్‌సీ
అంతే స్థాయిలో తమకూ కేటాయించాలన్న తెలంగాణ ఈఎన్‌సీ
దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం
మళ్లీ సెప్టెంబరు 4న చర్చించాలని నిర్ణయం

### 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది

#### కఠిన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకునే శక్తి తాటిచెట్లకు ఉంది

- తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వానాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్
- తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి



అమరావతి: రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన రక్షణ కవచాన్ని ఏర్పరచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటివనాలను పెంచే ప్రక్రియను ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తీరప్రాంతం వెంబడి సుమారు మిగతా 2 లో




### ఏపీ, కర్ణాటక కలిసి పనిచేస దక్షిణ భారత్‌ను అభివృద్ధి చేయాలి

కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్ళారిలో లోకేశ్ భావోద్వేగం
బళ్ళారిలో మంత్రి నారా లోకేశ్ కు ఘన స్వాగతం
కష్టకాలంలో అండగా నిలిచారంటూ బళ్ళారి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్

# స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదు
- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావు
- క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయం
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని మిగతా 2 లో




### రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు.. ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

దేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్
దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నారని వ్యాఖ్య
కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని వ్యాఖ్య

# 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం

### ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా



అమరావతి: ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. మిగతా 2 లో

## అమెరికా చదువుపై భారత విద్యార్థుల్లో తగ్గుతున్న ఆసక్తి

ఢిల్లీ: అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులు చేసేందుకు భారతీయ విద్యార్థులు విముఖత చూపుతున్నారు. గత విదాదితో పోలిస్తే 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్యలో 15 శాతం తగ్గుదల నమోదైంది. 2024-25 విద్యా సంవత్సరంలో సుమారు 3.63 లక్షల మంది భారతీయ విద్యార్థులు అమెరికాలోని వివిధ యూజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు పొందారు. అయితే, తదుపరి విద్యా సంవత్సరంలో ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది. కేవలం భారతీయ విద్యార్థులే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య కూడా సుమారు 1.1 లక్షల మేర క్షీణించింది. అంచనాల ప్రకారం 11.69 లక్షలుగా ఉండాల్సిన ఈ సంఖ్య, ప్రస్తుతం 10.57 లక్షలకు పరిమితమైంది. భారత విద్యార్థుల్లో కనిపిస్తున్న ఈ విముఖతకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ కఠిన వలస విధానాలే ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. వీసాల జారీలో కఠిన నిబంధనలు, సామాజిక అకౌంట్లు, బహిష్కరణలు, సోషల్ మీడియా ఖాతాల పరిశీలన వంటి అంశాలు విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దీనికి తోడు చదువు పూర్తయ్యాక ఉపాధి అవకాశాలపై నెలకొన్న అనిశ్చితి కూడా వారిని పునరాలోచనలో పడేస్తోంది. ఇదే తరుణంలో, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్-1బీ వీసాపై విధించిన కొత్త రుసుములను సమర్థించారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా, అమెరికన్ కంపెనీలు స్థానికులకే శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు.

### ట్రాఫిక్ చలాన్లకు కొత్త విధానం..

## ఫాస్టాగ్ ఖాతా నుంచి నేరుగా వసూలుకు ప్లాన్

హైదరాబాద్: హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి నుంచి జరిమానాలను నేరుగా వారి ఫాస్టాగ్ ఖాతాల ద్వారా మినహాయించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ వినూత్న విధానం అమలు చేసే విషయమై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) అధికారులతో చర్చిస్తున్నామని, దీనిపై వారి నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉందని ఆయన తెలిపారు. ఇటీవల సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సున్‌ప్రీత్ సింగ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు, భాగస్వామ్యం, సాంకేతికత ద్వారా సురక్షితమైన రహదారుల నిర్మాణం" అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన ప్యానలిస్ట్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత పటిష్టం చేయడమే ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశమని వివరించారు. కేవలం జరిమానాలు విధించడం వల్ల మాత్రమే వాహనదారుల ప్రవర్తనలో శాశ్వత మార్పు రాకపోవచ్చని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గడిచిన రెండు దశాబ్దాలలో హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు ప్రాణాంతక ప్రమాదాలు కూడా పెరిగాయని సున్‌ప్రీత్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి భద్రత విషయంలో ప్రభుత్వంతో పాటు పౌరులకూ సమాన బాధ్యత ఉంటుందన్నారు. మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థ, లాస్ట్-మైల్ కనెక్టివిటీ, మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వ సంస్థలు, పోలీసులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, పౌరుల మధ్య సమన్వయం, భాగస్వామ్యం పెరిగితేనే రహదారి భద్రత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఏపీ, కర్ణాటక కలిసి పనిచేసి

## దక్షిణ భారత్‌ను అభివృద్ధి చేయాలి

### కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్లారిలో లోకేశ్ భావోద్వేగం

అమరావతి: చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసిన సమయంలో బళ్ళారి తెలుగు ప్రజలు ప్రదర్శించిన ధైర్యసాహసాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో తమ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచిన బళ్ళారి తెలుగు వారి రుణం తీర్చుకుంటానని ఆయన ఉద్ఘాటించారు. బళ్ళారి జిల్లా కుడితినిలో పర్యటించిన లోకేశ్ కు స్థానిక తెలుగు ప్రజలు, యువత, టీడీపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. భారీ గజమాలతో ఆయనను సత్కరించి, బాణసంచా కాలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. బళ్లారిలో తెలుగు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, 2023 సెప్టెంబర్‌లో చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేసిన సమయంలో తమ కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఆ క్లిష్ట పరిస్థితుల్లో బళ్ళారి గడ్డపై మీరు చేపట్టిన నిరసన కార్యక్రమాలు మాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిలో నూతనోత్తేజాన్ని నింపాయి. ఆ పోరాట స్ఫూర్తిని ఎప్పటికీ మరువలేను, జీవితాంతం మీకు అండగా నిలుస్తాను" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి సంక్షేమమే ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, గతంలో ఉత్తరాఖండ్ విపత్తులో చిక్కుకున్న వారిని చంద్రబాబు స్వయంగా చొరవ తీసుకుని కాపాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటూ దక్షిణ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు, ఎస్.ఎం. కృష్ణల మధ్య ఉన్న ఆరోగ్యకరమైన పోటీతత్వమే హైదరాబాద్, బెంగళూరు నగరాల శరవేగ అభివృద్ధికి మూలకారణమైందని ఆయన అన్నారు. ఇటీవలి ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏపీ సీఎం చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య సహకారం, నదుల అనుసంధానం ఆవశ్యకతపై చర్చించారని తెలిపారు. దీనికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సానుకూలంగా స్పందించారని వివరించారు. బళ్ళారిలో తెలుగు ప్రజలు తమ సొంత నిధులతో 'అన్న క్యాంటీన్' నిర్వహించడం, ఎన్టీఆర్ సర్కిల్ కోసం జీవో సాధించడం పట్ల లోకేశ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బళ్ళారి తెలుగు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారని, వారంతా ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు రాము, అనూప్ కుమార్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తాం

అమరావతి: ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నీటి కేటాయింపులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. రెండు రాష్ట్రాల ఈఎన్‌సీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నీటి కేటాయింపులపై చర్చించేందుకు సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తామని త్రిసభ్య కమిటీ కన్వీనర్ అయిన కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్ చెప్పారు. ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చించి.. నీటి కేటాయింపులపై కృష్ణా బోర్డు చైర్మన్‌కు సిఫార్సు చేసేందుకు హైదరాబాద్‌లోని బోర్డు కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశమైంది. కృష్ణా బోర్డు సభ్యకార్యదర్శి సతీష్ కాంబోజ్, ఏపీ ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి, తెలంగాణ ఈఎన్‌సీ రమేష్ బాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అక్టోబరు 31 వరకు తమ రాష్ట్ర అవసరాలకు 47 టీఎంసీలు కేటాయించాలని ఏపీ ఈఎన్‌సీ కోరారు. అలాగే, వచ్చే ఏడాది జూన్ వరకూ 112 టీఎంసీలు కేటాయించాలని తెలంగాణ ఈఎన్‌సీ కోరారు. దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది జూన్ వరకూ గంపగుత్తగా కాకుండా శ్రీశైలం, నాగార్జున సాగర్‌ల నుంచి ఎంతమేరకు నీటి అవసరమో చెప్పాలని కోరారు. దాంతో అక్టోబరు 31 వరకు తమకు కూడా 47 టీఎంసీలు కేటాయించాలని, ఉమ్మడి ప్రాజెక్టుల్లో లభ్యతగా ఉండే జలాల్లో తమకు 50 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఉమ్మడి ప్రాజెక్టుల్లో లభ్యతగా ఉండే జలాల్లో 70 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 30 శాతం వాటా తెలంగాణకు కేటాయిస్తూ గతంలో బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని గుర్తుచేశారు. దీనిపై తెలంగాణ ఈఎన్‌సీ అభ్యంతరం వ్యక్తంచేశారు. తమకు 50 శాతం వాటా కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బోర్డు సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్ జోక్యం చేసుకుంటూ.. త్రిసభ్య కమిటీ సమావేశాన్ని సెప్టెంబరు 4న మళ్లీ నిర్వహిస్తామని.. అప్పుడు నీటి లభ్యత, అవసరాలు, కేటాయింపులపై చర్చించి, నిర్ణయం తీసుకుందామన్నారు. ఇందుకు రెండు రాష్ట్రాల ఈఎన్‌సీలు అంగీకరించారు.

## రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు..

## ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

### దేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్



హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి వ్యవహారశైలి రాష్ట్ర శాంతిభద్రతలకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతోందని ఆరోపించారు. విదేశీ పర్యటనల్లో రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని అర్వింద్ విమర్శించారు. విదేశాల్లో దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడటం ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని తాను గతంలోనే చెప్పానని, ఇకపై ఆయన ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని వ్యాఖ్యానించారు. మరోవైపు రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై కూడా అర్వింద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బకాయిలను క్లియర్ చేస్తామని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలను పట్టించుకోకుండా విదేశాల నుంచి కొత్త విద్యాసంస్థలను తీసుకొస్తామని చెప్పడం ఏంటని అర్వింద్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు.

# 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి



ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు. ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభివర్ణించారు. ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది... మనం చెక్ పెట్టకపోతే ఎలా?

మొదటి పేజీ తరువాయి



అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రేవంత్ సోమవారం విలేకరుల సమావేశం అనంతరం కాసేపు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమై తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాను బీఆర్ఎస్ విస్తృతంగా వినియోగిస్తోందని, దీనికి చెక్ పెట్టేలా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పనిచేయాలన్నారు. 'నాడు ఎకరం రూ.100 కోట్లకు అమ్మితేనే సంకలు గుద్దుకున్నారు. కానీ నేను ఎకరం రూ.260 కోట్లకు అమ్మా. రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం ఊపందుకుంటోంది. ఇటీవలి కాలంలో రియల్ కార్యకలాపాలు 18 శాతం పెరిగాయని నివేదికలు చెపుతున్నాయి. ఇవేవీ సోషల్‌మీడియాలో కనిపించవు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కోసం స్మార్ట్ కార్డులు తెచ్చాం.

కానీ సంగారెడ్డిలో పంపిణీ చేసిన ఆ ఒక్క రోజే ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత అందరూ మర్చిపోయారు' అని చెప్పారు. ఎమ్మెల్యేలందరూ వారి కార్యక్రమాలతోపాటు రాష్ట్ర పార్టీ, ఏఐసీసీ కార్యక్రమాలను కూడా సోషల్ మీడియాలో పెట్టాలని, ఇందుకోసం ఎమ్మెల్యేల దగ్గర పనిచేసే సిబ్బందికి ఐ అండ్ పీఆర్ శాఖతో ఓరియంటేషన్ క్లాస్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మనందరం కలిసి పనిచేసినట్లే వచ్చే ఎన్నికల్లో కూడా పనిచేస్తే 100కు పైగా సీట్లు గెలుస్తామన్నారు. అలాగే, 22ఏ భూముల గురించి ఎవరూ మాట్లాడొద్దని. ఇది మన హయాంలోనే వచ?ంది కాదని, ఈ సమస్య బీఆర్ఎస్ హయాంలో కూడా ఉందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలందరూ వివాదాల జోలికి వెళ్లకుండా నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ సూచించారు. తమ తమ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేస్తామని, వెంటనే ఆ పనుల మీద దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విప్‌లు సభ్యులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

ఏ ఒక్కరి కోసమో కాదు: భట్టి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారం లేకపోతే ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నామో అందరికీ తెలుసునని డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యానించారు. అధికారం వచ?చన తర్వాత కష్టపడుతున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఒకరిద్దరి ప్రయోజనాల కోసం పార?టని, ప్రభుత్వాన్ని ఫణంగా పెట్టుకోలేమని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టేలా అందరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం: జగన్

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు. పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ..

## కులగణనపై కీలక సూచన

ఢిల్లీ: కులగణనలో వివరాల సేకరణ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ రాశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన 'ఓపెన్ ఎండెడ్' విధానాన్ని మార్చి.. కులాల పేర్లతో కూడిన డ్రాప్‌డౌన్ జాబితాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుత విధానంలో వ్యక్తులు తమ కులం పేరును ఎలా చెబితే అలా నమోదు చేస్తారని ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. ఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు, ఉపకులాలు, భాషా రూపాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ఒకే కులానికి చెందినవారి వివరాలు వేర్వేరు పేర్లతో నమోదైతే.. ఆ కులం వేలాది ఎంట్రీలుగా విడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే కులాల జనాభాపై కచ్చితమైన సమాచారం లభించదని తెలిపారు. ఫలితంగా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, ఇతర అణగారిన వర్గాల స్థితిగతులపై సరైన అంచనా సాధ్యం కాదన్నారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి సంబంధించిన నిర్ణయాలపై దీని ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కూడా తేలకపోవచ్చని కాంగ్రెస్ నేతలు అన్నారు. కులగణనలో 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అనే పదం చేర్చలేదని లేఖలో ప్రస్తావించారు. కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్టీల గణనలో ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల ప్రభుత్వ జాబితాలు, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వివరాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించవచ్చన్నారు. తెలంగాణ, బీహార్ కుల సర్వేల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రశ్నావళిని రద్దు చేసి.. రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ కోరారు.

### 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా

## తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది

మొదటి పేజీ తరువాయి



తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో ఈ తాటి వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం తాటికాయల సీజన్ నడుస్తుండటంతో, అటవీశాఖ ద్వారా తాటి గింజలను సేకరించి తీరప్రాంతాల్లో నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రకృతి విపత్తులు, తుపాన్లు సంభవించినప్పుడు ఉగ్రరూపం దాల్చే ఈదురుగాలుల నుంచి తీరప్రాంత గ్రామాలకు ఈ తాటివనాలు ఒక సహజ రక్షణ గోడలా పనిచేస్తాయని పవన్ కల్యాణ్ తెలిపారు. తీరప్రాంతాల్లో ప్రత్యేకంగా తాటిచెట్లనే ఎంచుకోవడానికి గల కారణాలను వివరిస్తూ... ఉప్పునీరు, హోరు గాలులు ఉండే కఠినమైన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకుని నిలబడే శక్తి తాటిచెట్లకు మాత్రమే ఉంటుందన్నారు. ఇసుక, బుసక, ఉప్పు నేలలతో పాటు ఒండ్రు నేలల్లో సైతం ఇవి పెరుగుతాయని పేర్కొన్నారు. తాటిచెట్లు బాగా ఎత్తుగా పెరిగే లక్షణం కలిగి ఉండటం వల్ల సముద్ర గాలులను సమర్థవంతంగా అడ్డుకుంటాయని, అంతేకాకుండా వీటి వేర్లు నేలను బలంగా పట్టి ఉంచడం ద్వారా తీరం కోతకు గురికాకుండా కాపాడుతాయని ఉపముఖ్యమంత్రి వివరించారు.

### సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

## ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### దేశంలో విభిన్న వాతావరణం.. ఉత్తరాదిన

## భారీ వర్షాలు, దక్షిణాదిన పొడి వాతావరణం

ఢిల్లీ: దేశంలోని వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను వెల్లడించింది. రానున్న రోజుల్లో ఉత్తర, తూర్పు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అదే సమయంలో పశ్చిమ, దక్షిణ భారత రాష్ట్రాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొంది. ఝార్ఖండ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ వాతావరణ మార్పులు సంభవిస్తున్నట్లు తెలిపింది. ఐఎండీ నివేదిక ప్రకారం, అల్పపీడన ప్రభావంతో తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజుల పాటు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, దక్షిణాది రాష్ట్రాల్లో రానున్న వారం రోజుల పాటు వర్షపాతం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేసింది. మధ్య భారతదేశంలోని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆగస్టు 29 వరకు, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 31 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ అల్పపీడనం రేపటి ఉదయానికి పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించగా, పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రానున్న మూడు రోజుల పాటు ఢిల్లీలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

## రాజకీయ 'రిటైర్మెంట్'పై గడ్కరీ వ్యాఖ్యలు? క్లారిటీ ఇచ్చిన కార్యాలయం

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారంటూ సాగుతున్న ప్రచారాన్ని ఆయన కార్యాలయం ఖండించింది. "కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాలి" అంటూ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని, వాటికి ఆయన రాజకీయ భవిష్యత్తుతో ఎటువంటి సంబంధం లేదని మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. నాగ్‌పూర్ జిల్లా కటోల్‌లో లక్ష్మణ్‌రావ్ మాన్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకలవ్య ఏకల్ విద్యాలయ" ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు గడ్కరీ హాజరయ్యారు. గిరిజన ప్రాంతాల్లో ఏక ఉపాధ్యాయ పాఠశాలలను నిర్వహిస్తూ వారి అభ్యున్నతికి ఈ ట్రస్ట్ కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గడ్కరీ ప్రసంగిస్తూ, "గతంలో పనిచేసినంత వేగంగా ఇప్పుడు నేను పనిచేయలేకపోతున్నాను. అందుకే కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాలని సూచిస్తున్నాను. పాత తరం మార్గదర్శకత్వంలో కొత్తవారు బాధ్యతలు స్వీకరిస్తే సంస్థ పురోగమిస్తుంది" అని పేర్కొన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలను కొన్ని మీడియా ఛానెళ్లు ఆయన రాజకీయ సన్యాసానికి సంకేతాలుగా అభివర్ణిస్తూ కథనాలను ప్రసారం చేశాయి. త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరగవచ్చన్న ఊహాగానాల మధ్య ఈ వార్తలకు మరింత ప్రాధాన్యత లభించింది. దీనిపై గడ్కరీ కార్యాలయం తక్షణమే స్పందిస్తూ వివరణ ఇచ్చింది. ఆ వ్యాఖ్యలు కేవలం మాన్కర్ ట్రస్ట్ భవిష్యత్ నాయకత్వం, దాని కార్యకలాపాలకు సంబంధించినవి మాత్రమేనని, వాటిని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదని స్పష్టం చేసింది. నితిన్ గడ్కరీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఎటువంటి ప్రకటన వెలువడలేదని, ఆయన యథావిధిగా నరేంద్ర మోదీ మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొంది.

## టీఎంసీ రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన 20 మంది రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. స్పీకర్ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే నోటీసులు జారీ చేశారని కోర్టుకు వివరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, "కేవలం నోటీసులు జారీ చేయడం మాత్రమే సరిపోదు, నిర్దిష్ట కాలపరిమితిలోగా విచారణ ప్రక్రియను పూర్తి చేయడం ముఖ్యం" అని వ్యాఖ్యానించింది. స్పీకర్‌కు కూడా నోటీసులు జారీ చేస్తామని ధర్మాసనం తొలుత పేర్కొన్నప్పటికీ, తుషార్ మెహతా అభ్యర్థన మేరకు ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. టీఎంసీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు ఇటీవల త్రిపురకు చెందిన నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ప్రకటించి, ఎన్డీయే కూటమిలో చేరారు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ప్రస్తుతం వారిని ప్రత్యేక వర్గంగా పరిగణిస్తున్నారు. అయితే, టీఎంసీ గుర్తుపై గెలుపొందిన ఈ ఎంపీలు మరో పార్టీలో చేరడం ద్వారా స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారని, తద్వారా వారిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని టీఎంసీ వాదిస్తోంది. మరోవైపు, తమది నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే విలీనమేనని రెబల్ ఎంపీల వర్గం స్పష్టం చేస్తోంది.

## మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

మత సామరస్యానికి ప్రతీకగా వేడుకలు నిర్వహించాలి: ఆమనగల్లు పోలీసులు



లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 25:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో ఈ నెల 26న నిర్వహించనున్న మిలాద్-ఉన్-నబీ ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించాలని ఆమనగల్లు పోలీసులు సూచించారు. ఈ మేరకు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్ రెడ్డి ఆధ్వర్యం లోశాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముస్లిం మత పెద్దలు, మిలాద్-ఉన్-నబీ నిర్వాహకులు, హిందూ మత పెద్దలు, మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి, మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవం వంటి అంశాలపై చర్చించారు.ఈ నెల 26న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మిలాద్-ఉన్-నబీ ఊరేగింపు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, మత పెద్దలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఊరేగింపు మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, సమయపాలన తదితర అంశాలపై నిర్వాహకులకు సూచనలు చేశారు.ఊరేగింపు సమయంలో పోలీసులు సూచించిన మార్గాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు, పుకార్లు, తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఆమనగల్లు పట్టణంలో అన్ని మతాల ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, మిలాద్-ఉన్-నబీ వేడుకలను సోదరభావంతో విజయవంతంగా నిర్వహించాలని పోలీసులు కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టువిద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక బొక్కల్‌గూడ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి ఆయన నూతన అదనపు తరగతి గదులను ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు. అనంతరం కళాశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యధికంగా 1,200 మంది విద్యార్థులతో నాలుగు మీడియాలలో విద్యాబోధన సాగుతున్న ఈ కళాశాల జిల్లాకే తలమానికమని కొనియాడారు. అసంపూర్తిగా ఉన్న మొదటి అంతస్తులోని నాలుగు నూతన గదులను ఖర్చుకు వెనుకాడకుండా పూర్తి చేసి నేడు ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు.విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాలలోనే ఉండి ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా అభ్యసించాలని సూచించారు. తరగతులకు క్రమం తప్పకుండా హాజరైతేనే సబ్జెక్టులపై పూర్తి పట్టు లభిస్తుందని, తద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. అలాగే, కళాశాలలో అందుబాటులో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా నీట్, ఎంసెట్ వంటి ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన డిజిటల్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించి, కళాశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, విద్యతోనే భవిష్యత్ ఉందని, అధ్యాపకులను గౌరవించి సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క చొప్పున నాటి సమీక్షించాలని అన్నారు.అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమంటో లను కలెక్టర్, అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డీఐఈవో గణేష్ జాదవ్, డీఎంబ్ల్యూవో కలీం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు సుచిక, సుష్మ, సంజయ్, జీవన్, ఇతర అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ
## ఎస్ ఐ ఆర్ నోటీసులకు సమాధానం ఇవ్వండి

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట ఆగస్టు 25 : ఓటు తోనే ప్రజా స్వామ్య పరిరక్షణ సాధ్య మని కేంద్ర ప్రభుత్వ అద నపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఎన్నికల సంఘం ప్రకటించిన ముసా యిదా ఓటర్ లిస్టులో మీ పేరు లేకున్న పూర్తి వివ రాలు ఇవ్వని వారికి ఎన్ని కల సంఘం నోటీసు ఇచ్చి ఈ నెల 27 నుంచి విచార ణ జరుపుతుందని తెలి పారు.నోటీసులు అందుకు న్న ప్రతి ఒక్కరు పూర్తి వివ రాలతో బి ఎల్ ఓ లకు సమాధానం ఇవ్వాలని సూచించారు. నోటీసులకు సమాధానం ఇచ్చి ఓటును సురక్షితం చేసుకోవాలని కోరారు.అందుకు బిజెపి నాయకులు అందుబాటు లో ఉంటారని ఇది అందరి బాధ్యతగా గుర్తించాలని పిలుపు నిచ్చారు.

## సారంపల్లికి నివాళి అర్పిం చిన వామపక్ష నేతలు



నారాయణపేట ఆగస్టు 25:రైతాంగ ఉద్యమ నేత సిపిఎం సీనియర్ నాయ కులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డికి నారాయణపేట జిల్లా వామపక్ష పార్టీ ల నేతలు మంగళవారం ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.నివాళి అర్పించిన వారిలో బి వెంకట్రామ రెడ్డి,హన్మేశ్,గోపాల్, బల రామ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్క నాటి సంరక్షించాలి
# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పేటలో వన మహో త్సవాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 25:పర్యావరణ పరిరక్షణ, భవి ష్యత్ తరాలకు ఆహ్లాదకర మైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్క రూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించా లని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యత గా భావించాలని సూచించా రు.మంగళవారం నారాయ ణపేట జిల్లా కేంద్ర మున్సి పాలిటీ పరిధిలోని 7వ వార్డు గాయత్రి నగర్‌లోని మున్సిపాలిటీ లే అవుట్ ఖాళీ స్థలంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడు తూ "పర్యావరణాన్ని కాపా డుకోవడం మనందరి బాధ్యత. భవిష్యత్ తరాల కు స్వచ్ఛమైన గాలి, పచ్చ ని వాతావరణం అందించా లంటే పెద్ద ఎత్తున మొక్క లు నాటడంతో పాటు వాటిని బతికించే బాధ్యత ను కూడా తీసుకోవాలి" అని అన్నారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న లే అవుట్ ఖాళీ స్థలాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రతి స్థలాన్ని పచ్చదనంతో నింపే లా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. పట్టణ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు, రోడ్ల వెంట, ప్రభు త్వ కార్యాలయాల ప్రాంగ ణాలు, పాఠశాలలు, కళా శాలలు, ఇతర ప్రభుత్వ సంస్థల పరిధిలో విస్తృతం గా మొక్కలు నాటాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్దేశించి న ప్రదేశాలను గుర్తించి స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతిని ధులను భాగస్వాములను చేసి మొక్కలు నాటే కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపా రు. ప్రతి మొక్కను ఒక కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పిం చాలన్నారు."మొక్క నాటిన తర్వాత దానికి నీరు అందు తున్నదా? రక్షణ కల్పిస్తు న్నారా? అది పెరుగుతు న్నదా? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలి. మొక్కలు నాటిన సంఖ్య కంటే బతికిన మొక్కల సంఖ్యే మన విజయానికి కొలమానం కావాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.వర్షాకాలాన్ని సద్వినియో గం చేసుకొని జిల్లాలో నిర్దే శించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. మొక్కలకు క్రమం తప్ప కుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షణ కల్పించడం, అవసరమైన చోట ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.వన మహోత్సవ కార్యక్ర మాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘా ల సభ్యులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని కోరా రు. పాఠశాలలు, కళాశా లల్లో విద్యార్థులకు మొక్క ల ప్రాధాన్యతపై అవగాహ న కల్పించి, వారు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత ను వారికి అప్పగించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పచ్చదనం పెరిగితే వాతావరణ సమ తుల్యత మెరుగుపడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందుతుం దని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షపాతం, భూగర్భ జలాల పరిరక్షణ, జీవ వైవిధ్యం, గాలి నాణ్యత వంటి అంశాలపై చెట్లు ఎంతో ప్రభావం చూపుతాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఇంటి పరిసరాల్లో, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటేలా ప్రజల ను ప్రోత్సహించాలని అధికారులకుసూచించారు.ఈ సందర్భంగా పట్టణ మహిళా సమాఖ్య సభ్య లు మెప్మా ఆధ్వర్యంలో రైస్ మిల్లు మంజూరు చేయాల ని జిల్లా కలెక్టర్ ప్రియాంకను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రైస్ మిల్లు నిర్మాణా నికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ శంకర్‌ను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్య లు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిప ల్ కొండా శ్వేత సత్యయా దవ్,వైస్ చైర్‌పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్ భరత్, డీఆర్డీవో వెంకట్ రాములు, జిల్లా అటవీ శాఖ అధికారి గణేశ్, రేంజ్ అధికారి కమాలుద్దీన్, కౌన్సి లర్లు కల్పన, నాగమ్మ, ప్రభా కర్, రాము, డీటీసీపీవో కిరణ్, పర్యావరణ ఇంజినీ ర్ భరత్, మున్సిపల్ సిబ్బం ది, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి

చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. జిల్లా కలెక్టర్ ప్రియాంక.




నారాయణపేట ఆగస్టు 25:చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, శారీరక దారు ఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవి శ్వాసం పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు.జిల్లా మహిళా అభివృద్ధి/ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బేటీ బచావో -- బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడల శాఖ సహకారంతో మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం లో కౌమార దశ బాలికల జిల్లా స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్,నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక సరస్వతీ దేవి, హాకీ దిగ్గజం ధ్యాన్‌చం ద్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి, క్రీడా పతాకా న్ని ఆవిష్కరించి ప్రారంభిం చారు. అనంతరం క్రీడాకా రులు నిర్వహించిన క్రీడా వందనాన్ని ఆమె స్వీకరిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను క్రీడల్లో ప్రోత్స హించడం ద్వారా వారి ఆరోగ్యం, శారీరక దారు ఢ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నా రు. క్రీడలు కేవలం గెలుపు, ఓటములకు మాత్రమే పరిమితం కావని, జీవితం లో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా క్రీడలు నేర్పిస్తాయని తెలిపారు.ఓటమిని స్వీకరించి, దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగి విజయం సాధించడం క్రీడాస్ఫూర్తిలో భాగమని కలెక్టర్ పేర్కొన్నా రు. క్రీడా పోటీల్లో విజేతల తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందిం చారు. పోటీల్లో పాల్గొనడం కూడా ఒక విజయమేనని, విద్యార్థులు చురుగ్గా, ఉత్సాహంగా అన్ని కార్యక్ర మాల్లో పాల్గొనాలని సూచించారు.విద్యార్థులను క్రీడా పోటీలకు తీసుకువచ్చి న తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, పీఈటీలను కలెక్ట ర్ అభినందించారు.బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకారం అవసరంకార్యక్రమం ప్రధాన సందేశమైన లి"బేటీ బచావో -- బేటీ పడావో"లిను కలెక్టర్ ప్రస్తావిస్తూ, ఆడపిల్లలను రక్షించడంతో పాటు వారికి నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.నారాయణపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం ప్రత్యేకంగా కృషి చేస్తు న్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచా రం తెలిసిన వెంటనే సంబం ధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచిం చారు.క్రీడాకారులు క్రమ శిక్షణ, పట్టుదల, ఆత్మవి శ్వాసంతో పాటు సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండాలని, బాల్య వివా హాల వంటి సామాజిక సమస్యల నిర్మూలనలో తమ వంతు పాత్ర పోషిం చాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి ధన్వాడ కేజీబీవీ, మక్తల్ కేజీబీవి జట్ల మధ్య ప్రారంభ కబడ్డీ ఆటను స్వయంగా కలెక్టర్ ఆడి ప్రారంభించారు. అలాగే నర్వ కేజీబీవి, జ్యోతిబా పూలే నర్వ కళాశాల బాలి కల జట్టు మధ్య ఖో ఖో ఆటను కూడా ఆమె ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, డీవైఎస్‌వో వెంకటేష్ శెట్టి, సీ డబ్ల్యు సీ చైర్మన్ అశోక్ శ్యామల, డీసీపీవో కరిష్మా, ఆ వార్డు కౌన్సిలర్ కందేన్ పల్లి సత్యమ్మ, కౌన్సిలర్లు నాగమ్మ, కల్పన, గొల్ల రవి తేజ యాదవ్, రాము, ప్రభా కర్, రాజేశ్ ఘట్, పీఈటీ లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లాలోని 25 జూనియర్ కళాశాలలు, 4 డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 600 మంది బాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాధాన్యతా

క్రమంలో సివిల్ పనులు చేపట్టాలి

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

వైద్య ఆరోగ్య శాఖలో మౌళిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు- 25: లోకల్ గైడ్:జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌళిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌళిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్‌ల పనితీరుపై




సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ పనులకు సంబంధించి సుమారు రూ. 5.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినందున వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏరియా ఆసుపత్రులకు పరికరాల కొనుగోలుకు నిధులుసత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాల కోసం మొదటి దశలో రూ. 30 లక్షల చొప్పున, కల్లూరు సి.హెచ్.సి. కి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య పరికరాల ఎంపికలో ఒకే పరికరంతో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండేలా చూడాలని అన్నారు. పరికరాలకు గ్యారెంటీతో పాటు ప్రాథమిక నిర్వహణ, సర్వీసింగ్‌కు సంబంధించి హామీ ఉండేలా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారుఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలిఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేరని, వైద్యుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయని ఫిర్యాదులు రావడం నివారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వైద్యుడు సమయానికి విధులకు హాజరై, ప్రత్యామ్నాయ షిఫ్ట్ వైద్యుడు వచ్చే వరకు విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలకు వైద్యుడు అందుబాటులో లేరనే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు.కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హుల వివరాలను వెంటనే పంపాలిప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నందున, జిల్లాలోని అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా అవసరమైన సమాచారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వెంటనే పంపించాలని సూచించారు. అర్హతల పరిశీలన, అవసరమైన ధృవీకరణ ప్రక్రియను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, ఒక్క అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం నుంచి మినహాయించ బడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల సమస్యలను వెంటనే నివేదించాలిఆసుపత్రుల్లో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత లేదా ఇతర మార్గాల ద్వారా సమస్యలు తనకు తెలిసే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయి అధికారులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక సంస్థల ద్వారా ఆసుపత్రులను శుభ్రపరిచేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఒక వారం ఆసుపత్రులు, మరో వారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను శుభ్రపరిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.అన్ని ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలిఅన్ని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేసి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ల్యాబ్ టెక్నీషియన్ల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. అవసరమైన చోట తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించేందుకు అనుమతి పొందేలా ప్రతిపాదనలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.24 పి.హెచ్.సి. ల్లో రూ. 520.18 లక్షలతో సివిల్ పనులుఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులను చేపట్టేందుకు సుమారు రూ. 520.18 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను అధికారులు రూపొందించినట్లు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 2 పి.హెచ్.సిలు, ఒక యు.పి.హెచ్.సి., 7 ఏఏఎం కేంద్రాల్లో ఎన్క్వాస్ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన పనులను చేపట్టేందుకు రూ. 9.918 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పి.హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 46.57 లక్షలు, సబ్ సెంటర్లకు అవసరమైన పరికరాల కోసం రూ. 9.42 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.197 సబ్ సెంటర్ కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులకు రూ. 2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలపగా, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన కనీస మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా పనులను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. రాజశేఖర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ శాఖ, స్థానిక సంస్థలు, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## పర్యావరణాన్ని పరిరక్షించడమే లక్ష్యం... సర్పంచ్ జనార్ధణమ్మ




నారాయణ పేట ఆగష్టు 25 :పర్యావరణాన్ని పరి రక్షించడమే లక్ష్యంగా కృషి చేస్తామని మాగనూరు సర్పంచ్ జనార్ధణమ్మ అన్నారు,వన మహోత్సవ భాగంగా మంగళవారం మాగనూరు మండల కేంద్రంలో ఈజీయస్ ఏపీ ఓ మన్యం, ఉప సర్పంచ్ పెద్దింటి రాజు తో కలిసి మొక్కలు నాటారు, ?ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబె ర్ లు పాటిమిది భరత్ కుమార్, దండు వంశీ, నాయకులు ఆవిడప్ప, విషు వర్ధన్ గౌడ్, మంగలి అశోక్ , మేటి గ్యాంగ్ మారెప్ప, తదితరులు పాల్గొన్నారు,

## భవిష్యత్ తరాల కోసం విస్తృతంగా మొక్కలు నాటాలి

ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలి.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల పాలిటెక్నిక్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఖాళీ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి నగరంలో పచ్చదనాన్ని పెంచాలని ఆమె అన్నారు. వృక్షాలు ప్రాణవాయువును అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వర్షపాతం పెరగడం, భూగర్భ జలాల పరిరక్షణ, నేలకోతను అరికట్టడం వంటి అనేక ప్రయోజనాలు చెట్ల వల్ల కలుగుతాయని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మేయర్ సూచించారు.నల్గొండ నగరాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తోందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహమ్మద్ , మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , 14వ డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్ , 16వ డివిజన్ కార్పొరేటర్ పెరిక స్వాతి , నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీకృష్ణ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వి. దిలీప్ భార్గవ, అసీం బాబా, శానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, హరితహారం సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన పని భారాలను తగ్గించాలి.

ఉద్యోగ భద్రత కల్పించాలి.

అంగీకరించిన అంశాలు అమలు అమలు చేయాలి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ఆర్టీసీ సమ్మె విరమణ సందర్భంగ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయాలని, సమ్మె విరమణ అనంతరం యాజమాన్యశీ అంగీకారించిన అంశాలను వెంటనే అమలు జరుపాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంగళవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ రీసన్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ దీక్షలను ప్రారంభించి అనంతరం సత్తయ్య మాట్లాడుతూ "కొండనాలక్కి మందేస్తే, ఉన్న నాలుక ఊడిందనే" సామెతలాగా వుంది నేటి ఆర్టీసి కార్మికుల పరిస్థితి అన్నారు.. సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేసి, 7 సంIIరాల తర్వాత ప్రభుత్వ చొరవతో కార్మిక సంఘాలతో యాజమాన్యం చర్చలు నిర్వహించి, అంగీకరించిన అంశాలు కూడా అమలు చేయడంలో ఆలస్యం చేస్తు ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.అంగీకరించిన అంశాలు అమలు చేయాలన్న డిమాండుతో ఎస్ డబ్ల్యూ ఎఫ్ చేసిన ఆందోళన వల్ల జాబ్ సెక్యూరిటీ కమిటీని నియమించడంతో పాటు బోర్డు మీటింగ్ కూడ నిర్వహించారు. అయినా అమలు ఆలస్యం అవుతున్నది. కాబట్టి అంగీకరించిన అంశాలు, అమలు చేయాలని, కార్మిక సంఘాలతో చర్చించి పెంచిన పని భారాలను తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లు పరిష్కారం కోరుతూ ఈ దీక్షలు చేపట్టామని అన్నారు.ఈ నిరాహార దీక్షలలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కేఎస్ రెడ్డి రీజియన్ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో అధ్యక్షులు ఎం నరసింహయ్య మిర్యాలగూడ డిపో రాములు నల్లగొండ డిపో మాజీ కార్యదర్శి బోడ స్వామి సిహెచ్ రేవతి పెరుమాళ్ళ రాములు లక్ష్మీనారాయణ సిఐటియు పట్టణ కన్వీనర్ ఔటర్ రవీందర్ అద్దంకి నరసింహ గంజి రాజేష్, సుంకరబోయిన వెంకన్న కట్ట శంకరయ్య హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'అన్న దానం'




నారాయణపేట, ఆగస్టు వ 25 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 56 వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలోకొనసాగింది.నారాయణపేట పట్టణానికి చెందిన పెందు రమేష్ జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదానం చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమాజంలో అవస రమైన వారికి అండగా నిలవడం,సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు అండగా నిలవాలి.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన కేసాని రాజశేఖర్ రెడ్డి మృతికి సంతాపంగా తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుంటున్నట్లు మాజీ



ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక 34వ డివిజన్‌లోని వీటి కాలనీలో ఉన్న పంచముఖ హనుమాన్ దేవాలయంలో కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు కుటుంబానికి అండగా నిలవాలని, మనం చేసే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీపాద కృష్ణమాచారి, నాగులపల్లి శ్యాంసుందర్ నిరసన మెట్ల నాగార్జున, కంకణాల వెంకట్ రెడ్డి రాజుపేట అంజయ్య రమేషు యాదగిరి నరసింహ, అవినాష్ కుమార్ సురేష్ రెడ్డి బండ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు అండగా నిలవాలి.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన కేసాని రాజశేఖర్ రెడ్డి మృతికి సంతాపంగా తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక 34వ డివిజన్‌లోని వీటి కాలనీలో ఉన్న పంచముఖ హనుమాన్ దేవాలయంలో కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు కుటుంబానికి అండగా నిలవాలని, మనం చేసే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీపాద కృష్ణమాచారి, నాగులపల్లి శ్యాంసుందర్ నిరసన మెట్ల నాగార్జున, కంకణాల వెంకట్ రెడ్డి రాజుపేట అంజయ్య రమేషు యాదగిరి నరసింహ, అవినాష్ కుమార్ సురేష్ రెడ్డి బండ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12న జాతీయలోక్ అదాలత్..

## రాజీ మార్గమే రాజమార్గం

వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ.... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు25(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, సెప్టెంబర్ 12న వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదురుచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంక్ చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, రిజిస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ చలానా కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు లాంటి కేసులలో తక్షణ పరిష్కారం కోసం ఇరువర్గాలు రాజీ పడి కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే మూడు బెంచ్ లు ఏర్పాటు చేశామని కక్షిదారులు తమ వివరాలను సలహాల కోసం సంప్రదించాలని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కోసం 10 బెంచ్ లను ఏర్పాటు చేసిసేవలందించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి రాజీ మార్గమే రాజమార్గం గా భావించి తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

## ఏఐటియుసి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.

## పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళ వారం నల్లగొండ లో ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం లో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజిలేనీ సమరశీల పోరాటాలు నడుపుతూ కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఎన్నో పోరాటాల చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కేంద్ర ప్రభుత్వం మార్చివేస్తుంది అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తుందని ఆరాపించారు .పెట్టుబడుదారులకు కార్పొరేట్ కంపెనీల కు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల స్వేచ్ఛ స్వాతంత్రాన్ని హరించి వేస్తున్నారని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని దానివల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల ,జీవితాలు మారలేదు కనీస వేతనం లేక పిఎఫ్, ఈఎస్ఐ, అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైంది అని అన్నారు.కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అసంఘటిత రంగ కార్మికుల కు సమగ్ర చట్టాలను రూపొందించాలని అన్నారు.సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్ లో జరిగే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు జిల్లా నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి జానీ , వి లెనిన్,గుండె రవి ,వెంకన్న, ఏం నందం, బాసాని వెంకటయ్య, పెద్ది నాగరాజు, ఎన్ ఆర్ సి రాజు, యూసుఫ్, పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా వన మహోత్సవం

- మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఒక్కరోజే 70 వేల మొక్కలు నాటిన ప్రజలు, మహిళా సంఘాలు, ఎన్‌జీవోలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- మొక్కలు నాటడం తో పాటు నీటి సంరక్షణ కార్యక్రమ పనులు
- జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు



మహబూబ్ నగర్ ఆగస్టు 25 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు నీటి, మట్టి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు జోగులాంబ, యాదాద్రి సర్కిల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాల రాంబాబు తెలిపారు.మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి గ్రామంలో టీబీ ఆసుపత్రి మార్గం పక్కన నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కన్సర్వేటర్ రాంబాబు మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, పెర్కొలేషన్ ట్యాంకులు, మినీ పెర్కొలేషన్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌లు తదితర నీటి, మట్టి సంరక్షణ నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు నేల కోతను అరికట్టేందుకు ఈ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు ఫారెస్ట్ కాంప్లెక్స్‌లోనూ భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ మున్సిపల్ ప్రాంతాల్లో కూడా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యంవన మహోత్సవం కేవలం అటవీ శాఖకు మాత్రమే పరిమితమైన కార్యక్రమం కాదని, అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని కన్సర్వేటర్ రాంబాబు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు, పరిశ్రమల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు కూడా విస్తృతంగా భాగస్వాములవుతున్నాయని చెప్పారు. సాధారణంగా నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమాలకు అదనంగా ఈ ఏడాది భారీ స్థాయిలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.తన పరిధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఇతర జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.ఉమ్మడి జిల్లాల్లో లక్షలాది మొక్కలుమహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కరోజే దాదాపు 70 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు శివాల రాంబాబు తెలిపారు. ఇందులో అటవీ శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు తమ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నాయని చెప్పారు.అదేవిధంగా గద్వాల జిల్లాలో సుమారు 32 వేల మొక్కలు, నారాయణపేట జిల్లాలో సుమారు 7 వేల మొక్కలు, వనపర్తి జిల్లాలో 15 వేలకుపైగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యంవన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని కన్సర్వేటర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలందరూ వన మహోత్సవంలో భాగస్వాములై మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇస్రా నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డి. జకిరుద్దీన్, అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలోనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతూ జీవో ఇవ్వాలి.

## గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సమ్మె తప్పదు

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం సెప్టెంబర్ లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే జీవో ఇచ్చి వేతనాలు పెంచాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలను రెండవ రోజు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, మంచినీళ్లు సరఫరా వీధిలైట్ల నిర్వహణ చేస్తూ ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాల అమల్లో కీలక భూమిక పోషిస్తున్నా కనీస వేతనాలు లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని ఆరోగ్య ప్రమాద బీమా కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రెండున్నర సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు.గ్రామపంచాయతీ కార్మికులు టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పోరాడుతుంటే టెంట్ల దగ్గరికి వచ్చి మద్దతిచ్చి పోరాడండి అని ధైర్యం చెప్పిన నేతలే నేడు ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నారని అయినా గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని అన్నారు.జిల్లాలో తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను సమీకరించి చలో హైదరాబాద్ నిర్వహిస్తామని అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, జెర్రిపోతుల ధనంజయ, యూనియన్ జిల్లా నాయకులు ఎర్రగోని లింగయ్య,ఎర్పుల సైదులు, కొండేటి నరసయ్య, వడ్డేపల్లి యాదయ్య,నాంపల్లి శంకర్, రమావత్ రాజు నక్క నరసింహ,కంచర్ల జానయ్య,చంద్రయ్య, శ్రీరాములు, సైదులు, ఎర్ర అరుణ లింగమ్మ, నవనీత, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

దారా కవిత సెంట్రల్ జోన్ డిసిపి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ, మిల్స్ కాలనీ సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 12 లక్షల విలువ గల 70.19 గ్రాముల బంగారు అభరణాలు, 527.9గ్రాముల వెండి, 29,875/- రూపాయలు నగదు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాలకు సంబంధించి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కాగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అదేశాల ప్రత్యేక దర్యాప్తు బృందాలను నియమించడం జరిగింది అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ప్రత్యేక దృష్టి సారించి నేర విచారణ చేయడం జరిగిందని తెలుపారు. గత కొంతకాలంగా జరిగిన చోరీలను విశ్లేషణ చేయగా ఈ ఉదయం ఒక అనుమానిత వ్యక్తిని అదుపులో తీసుకోని విచారించగా మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీలకు సంబందించి కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి.ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల,(27) నివాసం పెద్దపల్లి, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుతం మహరాష్ట్ర లోని చంద్రపూర్‌లో నివాసం వుంటున్న నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాని తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడినట్లుగా ప్రాధమిక విచారణలో వెల్లడైంది. ఈ రోజు ఉదయం మీల్స్ కాలనీ పోలీసులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో అరెస్టు నిందితుడు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోని విచారించగా నిందితుడు పగటి సమాయల్లో తాళం వేసివున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు 2024, 2025 మహారాష్ట్రలో మొత్తం నాలుగు చోరీలకు పాల్పడటంతో నిందితుడిని మహరాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించగా, బెయిల్‌పై జైలు విడుదలయినాడు.నిందితుడు జైలు నుండి విడుదల ఆయిన అతనిలో ఎలాంటి మార్పురాకపోవడం మరో మారు నిందితుడు ఈ సంవత్సరం మీల్స్ కాలనీ పరిధిలోని శివనగర్, ఎస్.ఆర్.ఆర్ నగర్ ప్రాంతంలో తాళం వేసి వున్న ఇండ్లల్లో వరుస చోరీలకు పాల్పడినట్లుగా నిందితుడు విచారణలో వెల్లడించాడు. చోరీకి పాల్పడిన అంతర్ రాష్ట్ర నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ రామకృష్ణ,మీల్స్‌కాలనీ ఇన్స్ స్పెక్టర్ స్వామి, ఎస్. ఐ మహేష్, ఏ. ఏ.ఓ సల్మాన్ పాషా తో పాటు క్రైంగ్ సిసి ఎస్. మీల్స్ కాలనీ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

## తాజుద్దీన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

కారేపల్లి మండల బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ సంతాపం



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 25 (లోకల్ గైడ్) : బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తాజుద్దీన్ మృతి పార్టీకి,




మైనార్టీ వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మహమ్మద్ తాజుద్దీన్ ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీకి తనవంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తాజుద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మహమ్మద్ తాజుద్దీన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు షేక్ గౌసుద్దీన్ పేర్కొన్నారు.

## తాజుద్దీన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ సంతాపం



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 25 (లోకల్ గైడ్) : బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తాజుద్దీన్ మృతి పార్టీకి, మైనార్టీ వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మహమ్మద్ తాజుద్దీన్ ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీకి తనవంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తాజుద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మహమ్మద్ తాజుద్దీన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు షేక్ గౌసుద్దీన్ పేర్కొన్నారు.

## నల్గొండ జిల్లా కారాగారంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ డా. దుద్దిళ్ల శ్రీనివాస్ తనిఖీ




నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్గొండ జిల్లా కారాగారాన్ని సాధారణ తనిఖీలలో భాగంగా హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దిళ్ల శ్రీనివాస్ సందర్శించి, కారాగారంలో ఖైదీలకు



అందుతున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐజీ కి కారాగారం పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు మరియు జిల్లా ఉప కారాగారాల పర్యవేక్షణ అధికారి శోభన్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.తనిఖీలో భాగంగా డీఐజీ ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు, జైలు పరిసరాల నిర్వహణతో పాటు ఖైదీల సంక్షేమం మరియు పునరావాసానికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. ఖైదీలలో పరివర్తన తీసుకురావడానికి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.కారాగారంలో భద్రతా ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఖైదీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు మరియు సిబ్బందిని డీఐజీ అభినందించారు.ఈ కార్యక్రమంలో జైలర్లు బాలకృష్ణ, అచ్చయ్యతో పాటు కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకస్మికంగా కల్లు దుకాణం ఖాళీ చేయాలన్న స్థల యజమాని గడువు ఇవ్వకుండా కాలీ చేయడం సరికాదు సొసైటి సభ్యులు



నారాయణపేట ఆగస్టు 25: నారాయణపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గత 40 ఏళ్లుగా కొనసాగుతున్న లైసెన్స్ కల్లు దుకాణం వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థలం యజమాని హుకుం జారీ చేస్తూ దుకాణానికి అడ్డుగా గేటు ఏర్పాటు చేశారు.దాంతో కల్లు సొసైటి సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు.గత 40 ఏళ్లుగా కల్లు దుకాణం ప్రతి నెల అద్దె చెల్లిస్తున్న ఉన్న ఫలంగా ఖాళీ చేయమంటే



ఎలా అని ప్రశ్నిస్తున్నా రు.కనీసం గడువు ఇవ్వకుండా వెంటనే ఖాళీ చేయాలని గేటు పెట్టి వ్యాపారాన్ని అడ్డుకోవడం సరికాదనిఅంటున్నారు.వేరే స్థలం దొరికే వరకు కల్లు దుకాణం కొనసాగే వెసలు బాటు కల్పించాలని కోరు తున్నా రు.అధికారులు సహకరించి వెసలుబాటు కల్పించేలా చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేసిన దామెర పోలీసులు

హనుమకొండ టౌన్ శ్రీనివాస్,ఆగస్టు



(లోకల్ గైడ్ న్యూస్)సుమారు 1 కోటి 25లక్షల విలువగల 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం,9వేల రూపాయల నగదు,ఒక సెల్‌ఫోన్ స్వాధీనంవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, వారి బంగారు భవిష్యత్తును కాపాడటంతో పాటు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయాలకు పాల్పడే వారిని నియంత్రించి గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్ అధ్వర్యంలో దామెర పోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నిందితుడుని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా గంజాయి కోనుగోలు, విక్రయాలకు సంబంధించి కీలక వివరాలను వెలుగులోకి వచ్చాయి.ముదిగొండ నాగేశ్వర్ రావు, వయస్సు 55, పులుకుర్తి గ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లా. ఇతను సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నిందితుడు తనకు వున్న నెట్‌వర్క్ ద్వారా ఒడిషా రాష్ట్రానికి చెందిన రమేష్, సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి తెలంగాణ, మహరాష్ట్ర, కర్ణాటక, అంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి నిందితులు ఉర్దు, రాందాస్ శేషరావు బీరదార్ , అక్లీం, షారుఖ్ ఖాన్, షేక్ అక్బర్, సునావత్ రాజుల ద్వారా ఎక్కువ ధరకు విక్రయించినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది.పోలీసులకు పట్టుబడిన నిందితుడు ఇచ్చిన సమాచారం పోలీసులు అతని ఇంటి నుండి భారీ మొత్తంలో సుమారు 1కోటి 25లక్షల రూపాయల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకోబడింది అన్నారు. దీనికి సంబంధించి పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో పాటు పోలీసులకు పట్టు బడిన నిందితుడు నాగ్వేశ్వర్ రావు నుండి గంజాయి కోనుగోలు చేసిన మిగితా రాష్ట్రాలకు చెందిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.మత్తు పదార్థాల అక్రమ రవాణాతో పాటు వినియోగంపై తెలంగాణ పోలీస్ విభాగం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవడంతో పాటు, విక్రయదారులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. మత్తు పదార్థాల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు సహకారం అందించాలని ప్రధానంగా ఎవరైన గంజాయి విక్రయాలకు పాల్పడిన, వినియోగించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.గంజాయి స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్.ఐ వీరభద్రరావు, శాయంపేట ఎస్.ఐ పరమేశ్వర్, పరకాల ఎస్.ఐ రఘుపతి తో పాటు ఏఏఓ సల్మాన్ పాషా, దామెర, శాయంపేట కానిస్టేబుళ్ళను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాం అని తెలియజేశారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బిందేశ్వర ప్రసాద్ జయంతి వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. రిజర్వేషన్ల పితామహుడు ఓబీసీల కోసం 27% రిజర్వేషన్లను తీసుకువచ్చిన సంఘసంస్కర్త ,బీహార్ మాజీ ముఖ్యమంత్రి, రిజర్వేషన్ల కమిషన్ అధ్యక్షుడిగా పనిచేసినటువంటి బిందేశ్వర ప్రసాద్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోర్టుకి ఎదురుగా ఉన్నటువంటి ఆయన యొక్క విగ్రహానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిలుకరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ బిందేశ్వర ప్రసాద్ మండల్ బీహార్ లోని బనారస్ గ్రామంలో ఒక యాదవ కుటుంబంలో జన్మించినటువంటి బిందేశ్వర ప్రసాద్ మండల్ ఓబీసీల కోసం 27% రిజర్వేషన్లకు ఉద్యోగాలలో తీసుకువచ్చిన గొప్ప మేధావి అయినటువంటి బీపీ మండల్ ఆశలను ప్రతి ఒక్కరు వారి యొక్క ఆశయాలను సాధించాలనిల. అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం వెంకట మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్ , బీసీ సంఘం జిల్లా నాయకులు పట్టణ అధ్యక్షులుపుట్ట వెంకన్న ,లకడపురం వెంకన్న ఉల్లెందుల అంజయ్య పగిడిపాల జనార్దన్ గడ్డం మారయ్య జిల్లపల్లి నరసింహ బీమనపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల పక్షాన నిలిచినందుకు అక్రమ కేసులా

జీవో 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల భవితకు భరోసా ఇవ్వాలి

బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పై పెట్టిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలి

బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి



లోకల్ గైడ్ తెలంగాణ / రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చేలా ఉన్న 'జీవో 97'ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తున్న నాయకులపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.విద్యార్థుల హక్కుల కోసం గళమెత్తినందుకు బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పై కక్షసాధింపు చర్యల్లో భాగంగా పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే, బేషరతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడే గొంతులను అక్రమ కేసులతో అణచివేయలేరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవితకు స్పష్టమైన భరోసా కల్పించేంత వరకు బీజేపీ వారి పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి బీజేపీ కొదుర్గు మండల అధ్యక్షుడు, కంచుకోట మహేష్ బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, గంగాధర్ హాజిపల్లి గ్రామ ఉపసర్పంచ్, కృష్ణ యాదవ్, హనుమంత్ బీజేపీ నాయకులు, మహేష్ శివ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## సిద్దిపేట రైతులకు వెంటనే సాగునీరు విడుదల చేయాలి:
## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



సిద్దిపేట ఆగస్ట్ 25(లోకల్ గైడ్)సిద్దిపేట జిల్లా రైతులు సాగునీటి కోసం అరిగోస పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ ఆరోపించారు. రైతుల సమస్యలపై దృష్టి పెట్టకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై దృష్టి పెట్టారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలనగా మారిందని మండిపడ్డారు.సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, కామిని శ్రీనివాస్, శ్రీహరి యాదవ్, సోమిరెడ్డి రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ గత పదేళ్లలో రిజర్వాయర్ల జిల్లాగా, సాగునీటి రంగంలో అభివృద్ధి సాధించిన సిద్దిపేట ప్రస్తుతం నీటి కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో 27 టీఎంసీలు, మిడ్‌మానేరు రిజర్వాయర్‌లో 20 టీఎంసీల నీటి లభ్యత ఉన్నప్పటికీ నీటిని పంపింగ్ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే నీటిని ఎత్తిపోస్తే అనంతగిరి, రంగనాయకసాగర్‌తో పాటు మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లను నింపవచ్చని తెలిపారు. రిజర్వాయర్లపై నమ్మకంతో వేలాది మంది రైతులు పంటలు సాగు చేశారని, ఇప్పుడు నీరు అందకపోతే వారి పెట్టుబడులు నష్టపోయి అప్పులపాలయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని ఎన్డిఎస్ఎ అఫిడవిట్,సిడబ్ల్యుపిఆర్ఎస్ నివేదికలు ఖండిస్తున్నాయని రాధాకృష్ణ శర్మ అన్నారు. అవసరాన్ని బట్టి కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చని ఎన్డిఎస్ఎ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై సిడబ్ల్యుపిఆర్ఎస్ పరిశీలనలో నిర్మాణపరమైన సమస్యలు లేవని, కాంక్రీట్ నాణ్యత కూడా బాగుందని వెల్లడైందన్నారు. అయినప్పటికీ రాజకీయ కక్షతో నీటిని లిఫ్ట్ చేయకుండా కిందికి వదిలేయడం తెలంగాణ రైతాంగానికి నష్టం కలిగిస్తోందని ఆరోపించారు.కాళేశ్వరంపై దుష్ప్రచారం మానుకుని అన్నారం, సుందిళ్ల మోటార్లు ఆన్ చేసి గోదావరి నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు. రైతులు పాదయాత్రలు చేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం దారుణమన్నారు.తక్షణమే నీటిని విడుదల చేయకపోతే రైతుల తరపున పోరుబాట పట్టాల్సి వస్తుందని, అవసరమైతే మిడ్‌మానేరు వద్దకు వచ్చి మోటార్లు తామే ఆన్ చేస్తామని రాధాకృష్ణ శర్మ హెచ్చరించారు.సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆవేదన కంటే అమెరికా పర్యటన ముఖ్యమా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.సమావేశంలో ప్యాక్స్ చైర్మన్లు కనకరాజు, వెంకట్‌రెడ్డి, కొండం రవీందర్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, ఉమేష్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ
## సభ్యునిగా ఎన్నికైన: కొండే శ్రీశైలం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర 4వ మహాసభలు, 30వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరిజిల్లా చౌటుప్పల మండలం మందోళ్ళ గూడెంచెందిన కొండే శ్రీశైలం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు.ఈ నెల 22, 23, 24 తేదీల్లో చెంగిచెర్లలోని జీజీ గార్డెన్స్‌లో జరిగిన మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు, సంక్షేమం, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో శ్రీశైలానికి రాష్ట్ర కమిటీలో స్థానం లభించింది.తనను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడానికి సహకరించిన సంఘం నాయకులు, సభ్యులకు కొండే శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఈ నెలాఖరులోగా 17 లక్షల
## మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట ఆగస్ట్ 25(లోకల్ గైడ్): సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరులోగా నిర్దేశిత లక్ష్యం మేరకు 17 లక్షల మొక్కలు నాటుతామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఈతవనంలో ఈత, యాప మొక్కలను నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 17 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 12 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మెగా వనమహోత్సవం నిర్వహించి జిల్లావ్యాప్తంగా ఒక్కరోజే 2.5 లక్షలకు పైగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్దేశిత లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురిసే అవకాశం లేదని, రైతులు వరి పంటకు బదులుగా మెట్ట పంటల సాగుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కంది, జనుము, వేరుశనగ, తృణధాన్యాలు వంటి పంటలను సాగు చేయాలని కోరారు. భూగర్భ జలాలను పెంచుకునేందుకు వీబీజీ రాంజీ పథకం కింద పంట పొలాల్లో ఫామ్ పాండ్లను ఉచితంగా నిర్మించుకోవాలని రైతులకు సూచించారు.గ్రామంలోని వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణం వైపు ప్రోత్సహించాలని గ్రామ సర్పంచ్ కృష్ణకు కలెక్టర్ సూచించారు. వనమహోత్సవం నిర్వహించిన ప్రాంతంలో అందుబాటులో ఉన్న భూమిని దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ ఫామ్ పాండ్ నిర్మించాలని వీబీజీ రాంజీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియా, ఏడీ సర్వే ల్యాండ్ సుదర్శన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సోషల్ మీడియా నూతన కమిటీకి ఘన సత్కారం

### నూతన చైర్మన్ పెట్టెం నవీన్‌తో పాటు కన్వీనర్లు, కోఆర్డినేటర్లకు శుభాకాంక్షలు తెలిపిన కనకం పవన్ కళ్యాణ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 25 (లోకల్ గైడ్) : హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నూతన టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ శ్రీ పెట్టెం నవీన్‌తో పాటు నూతన సోషల్ మీడియా కన్వీనర్లు, కోఆర్డినేటర్లు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వైరా అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్ పాల్గొని నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ పెట్టెం నవీన్, శ్రీరామ్ లక్ష్మణ్ వీరాపురం, వంశీకృష్ణ పెండ్యాల, శివకుమార్ అంబాలాలను కనకం పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కనకం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రస్తుతం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమాచార వారధిగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో సోషల్ మీడియా విభాగం మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, కన్వీనర్లు, కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో టీపీసీసీ సోషల్ మీడియా విభాగం మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన బాధ్యతలు స్వీకరించిన వారికి అభినందనలు తెలిపారు.

## ప్రజల భద్రత విషయంలో రాజీ పడొద్దు
## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలి

ప్రమాదకర లొకేషన్లు గుర్తించండి

రోడ్డు సైడ్ ఫ్లెక్సీలు, హోర్డింగుల విషయమై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

హిట్ అండ్ రన్ కేసుల విషయంలో బాధితులకు పరిహారం అందించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా




లోకల్ గైడ్ :కరీంనగర్:ప్రజల భద్రత విషయంలో రాజీ పడొద్దని.. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడారు. అధికారులు ప్రధాన రహదారులను తరచుగా తనిఖీలు చేస్తూ.. ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీసీ ప్యాచ్ వర్క్ లు, మేజర్ అప్రోచ్ రోడ్డు పనులు, రద్దీ ప్రాంతాల్లో ఓపెన్ డ్రైనేజీ తదితర సమస్యల గురించి చర్చించారు.ఆర్ఓబి వంతెన వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ వారీగా తనిఖీలు చేస్తూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ సైడ్ ఫ్లెక్సీలు హోల్డింగ్ల విషయమై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి.. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు.

హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి బాధితులకు వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రానున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సీపీ గౌస్ అలం మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు, ఈ చలాన్లు, హిట్ అండ్ రన్ కేసుల విషయాలు వివరించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, పోలీస్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపక శాఖ, ఆర్అండ్ బీ, ఎన్ హెచ్ఏఐతో పాటు వివిధశాఖల అధికారులు, ఆర్టిఏ మెంబెర్ పడాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థినికి
## సర్వ్ పీపుల్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.ఖమ్మం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు చెందిన గుగులోత్ శృతి అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్ ఎస్ సి. మాలిక్యులర్ బయాలజీ సీటు సాధించింది.అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఆమెకు ఎదురైన సమస్యను గుర్తించిన కళాశాల ప్రిన్సిపాల్ రజిని దాతల సహాయం కోసం ప్రయత్నించారు.ఈ సందర్భంగా అదే కళాశాలలో ఎకనామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న ప్రొద్దటూరు శ్రావణి స్పందించారు2021లో తాను నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్‌లో ఆన్‌లైన్ కోచింగ్ తీసుకుంటున్న సమయంలో తన తండ్రి, సోదరుడు విద్యుత్ ప్రమాదంలో మరణించినప్పుడు,నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కెనపల్లి మీనయ్య చొరవతో సర్వ్ ది పీపుల్ ఫౌండేషన్ బాధ్యులు నాతి గణేష్ తన ఎం .ఏ .ఎకనామిక్స్ రెండేళ్ల చదువుకు సంబంధించిన అన్ని ఖర్చులను భరించిన విషయాన్ని ప్రిన్సిపాల్ రజినికి తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ రజిని, డా. అక్కెనపల్లి మీనయ్యతో ఫోన్‌లో మాట్లాడి శృతి పరిస్థితిని వివరించారు. ఈ విషయాన్ని సర్వ్ ది పీపుల్ ఫౌండేషన్‌కు తెలియజేయగా, ఫౌండేషన్ బాధ్యులు నాతి గణేష్ వెంటనే స్పందించి అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ఖాతాలో రూ ..32,050 జమ చేశారు.ఈ సందర్భంగా నాతి గణేష్ మాట్లాడుతూ, శృతి కోర్సు పూర్తయ్యే వరకు ఫౌండేషన్ తరపున అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు.ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహాయంపై కళాశాల ప్రిన్సిపాల్ రజిని, ఎకనామిక్స్ ఫ్యాకల్టీ ప్రొద్దటూరు శ్రావణి హర్షం వ్యక్తం చేశారు.డా. అక్కెనపల్లి మీనయ్య మాట్లాడుతూ, నాతి గణేష్ నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్‌లో లైఫ్ మెంబర్‌గా ఉండటంతో పాటు, నాతి శ్రీనివాస్ ( యు ఎస్ ఏ), ఎన్ ఎల్ ఎన్ ఫౌండేషన్‌లతో కలిసి అనేక మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఇలాంటి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో ప్రోత్సాహకరమని అన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకుండా సమాజంలోని దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వన మహోత్సవం



ఏటూరునాగారం, లోకల్ గైడ్ :- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు మంగళ వారం కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం అటవీశాఖ వారి సహకారంతో పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్,



బి. రేణుక ప్రారంభించగా ముఖ్య అతిథులుగా హాజరైన మనన్ భట్ ఐ పి ఎస్ (ఏ ఎస్పీ ),ఎస్. రమేష్ ఏ సి ఎఫ్ /ఎఫ్ డి ఓ, శ్రీ జగదీశ్వర్ తహసీల్దార్ , శ్రీ శ్రీనివాస్ ఎమ్ పి డి ఓజే సూర్య ప్రకాష్ సి ఐ ఏటూరు నాగారం, పంజాల. భాస్కర్ ఎఫ్ ఆర్ ఓ , బి .మహేష్ ఎస్సై ఏటూరు నాగారం వారి చేతుల మీదుగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్.వెంకటయ్య, డాక్టర్, డి. నవీన్, డాక్టర్, పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేశ్, శ్రీధర్, రాజశేఖర్, భావన, భారతి, భాస్కర్, శ్రీకాంత్ మరియు బోధనేతర సిబ్బంది,పాత్రికేయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రధన లో సేవా స్ఫూర్తికి
## చిరునామాగా మెగా వైద్య--రక్తదాన శిబిరం

450 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. 30 మంది స్వచ్ఛంద రక్తదానం



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 25:గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య, రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. లయన్ కొత్త శంకరయ్య స్మారకార్థం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది.పీడీజీ లయన్ జూలూరి రమేష్ బాబు, రీజియన్ చైర్మన్ లయన్ ప్రశాంత్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ రాంరెడ్డి, చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ శిబిరాన్ని ప్రారంభించారు.లయన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం ప్రజలకు వైద్య సేవలు అందించింది. డాక్టర్ లయన్ కృష్ణ, డాక్టర్ లయన్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ లయన్ శ్రీనివాస్ తదితర వైద్యులు సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు అందించారు.శిబిరంలో డయాబెటిస్, బీపీ, కంటి పరీక్షలు, ఈఎన్‌టీ పరీక్షలు నిర్వహించారు. లయన్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి ఈఎన్‌టీ సేవలు అందించగా, లయన్ డాక్టర్ వెంకటస్వామి కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్ సంపత్ కుమార్, లయన్ శ్రీనివాస్ రెడ్డి డయాబెటిస్ పరీక్షలు చేశారు. మొత్తం 450 మందికి పైగా ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.వైద్య శిబిరం చైర్మన్ లయన్ ఓంకారం, కో-చైర్మన్ లయన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన లయన్స్ క్లబ్ సభ్యులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే సందర్భంగా లయన్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా స్ఫూర్తిని చాటారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్, జిల్లా చైర్మన్లు లయన్ జూలూరి రమేష్, లయన్ సునంద అంజయ్య, రీజియన్ సెక్రటరీ లయన్ సతీష్, లయన్ కె. రామ్ రెడ్డి, లయన్ ఎం. రాంరెడ్డి, లయన్ బండేలా రామచంద్ర రెడ్డి, లయన్ గోవర్ధన్ రెడ్డి, విష్ణువాస్ రెడ్డి, గుజ్జరి నర్సింహ, కర్నాటి కొండల్ రెడ్డి, పాండు రెడ్డి, నర్సింహా రెడ్డి, తిరుపతి రెడ్డి, పీఆర్వో లయన్ పాషా తదితరులు పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు అంకుష్, అజయ్, పార్వతమ్మ, వెంకటేష్, బాలరాజు, కిట్టు, మహేష్, భారతమ్మ సత్తయ్య, శివకళ అయ్యన్న, అలివేల చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, రాములు, మాజీ సర్పంచులు రాములు, గంజి శ్రీను, మంఖాల్ యాదయ్య, నిదురం యాదయ్య, చెన్నయ్య, జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

## వన మహోత్సవంలో
## కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




లోకల్ గైడ్: కరీంనగర్: వన మహోత్సవంలో భాగంగా కరీంనగర్ ముకరాంపుర ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, వన్‌టౌన్, టూటౌన్ ఇన్‌స్పెక్టర్లు రామచందర్‌రావు, సృజన్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ
## సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి.



లోకల్ గైడ్ ఆగస్టు 25 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిభూసేకరణ, ఆర్అండ్ఆర్ కోసం ప్రభుత్వం భారీగా నిధులు. ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం --పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ వి.సి హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆమోదంతో ఇటీవల సుమారు రూ. 2,800 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూ. 1,080 కోట్లు జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరాయని, అవసరమైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు...రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎం ఎ ఫిరోజ్, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకల్లో వెల్లువెత్తిన శుభాకాంక్షలు

**ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించిన మాజీ ఎమ్మెల్యే కు నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు**



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 25:కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుల రాములు, మాజీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జైపాల్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి కౌన్సిలర్లుమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పాపిశెట్టి రాము, దుద్దు ఆంజనేయులు యాదవ్, ఏనుమల్ల రమేష్, ఎంగలి భాగ్యమ్మ రఘు, అనూష శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చారని, ముఖ్యంగా సామాన్యులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై స్పందిస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.జైపాల్ యాదవ్ కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులోనూ ప్రజా జీవితంలో మరింత చురుగ్గా సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్, నాయకులు కోట శ్రీను, వస్పుల సాయిలు, గండికోట శంకర్, జంతుక కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లందం యాదయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, కొమ్ము ప్రసాద్, ఎంగలి యాదగిరి, భీమయ్య, పరమేష్, హేమ్ల నాయక్, పంతు నాయక్, మహేష్ నేత, సాలయ్య, టీఆర్ఎస్వీ వర్షిత్, కృష్ణవేణి, తోట కృష్ణ, మహేష్ రాముల, కొప్పు కుమార్, కొప్పు నర్సింహ, సురేష్, రాజు, శ్రీను నాయక్, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితులలో ఆరుతడి పంటలే సాగు చేయాలి నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ చైర్మన్



లోకల్ గైడ్ ఆగస్టు 25మహబూబాబాద్ జిల్లా రసాయనాలు అధిక మోతాదులో వాడకుండా ప్రకృతి సాగు, పంట మార్పిడి చేయడంతో ప్రకృతి సాగు,పంట మార్పిడి తో రైతుకు మేలు రైతులు సాగు లాభంగా మార్చుకోవచ్చని ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు డోర్నకల్ మండలం గొల్లచర్ల రైతు వేదికలో ఆత్మ కమిటీ అద్వర్యంలో జరిగిన రైతు శిక్షణా తరగతులను ప్రారంభించిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో చెరువులు,కుంటల్లో నీరు లేదు, భూగర్భజలాలు రోజురోజుకు అడుగంటి పోతూ, జలాశయాల నుండి ఒక చుక్క నీరు వచ్చే పరిస్థితి లేనందువలన వరి సాగును తగ్గించుకొని, తక్కువ నీటితో పండే పంటలైన పప్పు, నూనె,చిరు ధాన్యాల మరియు కూర గాయలు పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు దేశంలోనే ప్రమాదకర రసాయనాలు అత్యధిక శాతం కలిగిన కూరగాయలలో మన తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, దానితో క్యాన్సర్ బారిన పడే ప్రజల సంఖ్య పెరుగుతుందని అన్నారు. రసాయనాల మోతాదు అధికంగా ఉండడం వలన అంతర్జాతీయ మార్కెట్లో మన పంటలకు డిమాండ్ లేకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారనిగం రైతులు రసాయన వాడకాలను తగ్గించి సేంద్రియ ఎరువులతో ప్రకృతి సాగు చేయడం వలన పెట్టుబడులను తగ్గించుకొని నాణ్యమైన పంటలతో అధిక లాభాలు గడించవచ్చని అదేవిధంగా పంట మార్పిడి ద్వారా భూసారాన్ని పరిరక్షించుకునే వైవిధ్యమైన పంటలతో రైతులకు సమాజానికి మేలు కలుగుతుందని అన్నారు ఈ సమావేశం మండల వ్యవసాయ అధికారి అనిల్ అధ్యక్షతన జరగగా టెక్నికల్ ఏవో శ్రీదేవి, సర్పంచ్ బానోత్ శంకర్ నాయక్ ఏ ఈ ఓ లు పవన్అ,వినాష్, ఆత్మ డైరెక్టర్స్ వెంకట్ రెడ్డి,అనంతరెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు రవి మరియు రైతులు పాల్గొన్నారు

# బోయిన్ పల్లి తండాలో ఘనంగా వానమహోత్సవం




నారాయణపేట ఆగస్టు 25:నారాయణపేట మండలం బోయిన్ పల్లి తండాలో మంగళవారం సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యం లో మొక్కలు నాటి ఘనం గా వానమహోత్సం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతా ల్లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, పంచాయ తీ కార్యదర్శిఆంజనేయులు గౌడ్సూచించారు.పచ్చదనం పెంపొందించడం, పర్యావ రణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావ రణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వన మహోత్స వాలను విజయవంతం చేశారు.ఈ.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్.జి పి ఓ జ్యోతి. అంగనవాడి టీచర్ కౌసల్య. ఆశా వర్కర్ విజయలక్ష్మి. మాజీ పిత్యనాయక్ వార్డు సభ్యులు కల్యా నాయక్ . మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్. తూల్యా నాయ క్ .వెంకయ్య గోపాల్ నాయ క్ .కృష్ణ నాయక్ కమలమ్మ. శాంతమ్మ. పారీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాగనూరు మండలం యమ్ ఆర్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక



నారాయణ పేట ఆగష్టు 25 :పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుమాగనూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మాగనూరు మండల అధ్యక్షులు గా మణిగిరి కృష్ణయ్య, మాగనూరు మండల అధికార ప్రతినిధి గా కావాలి మొగులప్ప, ప్రధాన కార్యదర్శి గా జి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గా దినేష్ ఆంజనేయులు, బాలప్ప, కోశాధికారి గా మారెప్ప, కార్యదర్శులు రాజు, వీరలింగప్ప, అనిల్,లక్ష్మణ్, ఎల్లప్ప,లక్ష్మణ్, పి హనుమంతు ఎం హనుమంతు ఆనంద్ నాగరాజ్ లను ఎన్నుకున్నారు, ముఖ్య అతిథిగా మంద నరసింహ మాదిగ హాజరయ్యారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన వరంగల్ లో జరిగే మండల జాతీయ సభను విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మక్తల్ ఇన్చార్జి బోడి తేజ మాదిగ, సీనియర్ నాయకులు వెంకటేష్ నరసింహ కృష్ణ మండల అధ్యక్షులు తిమ్మప్పమాదిగ, మక్తల్ మండల ప్రధాన కార్యదర్శి జే అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి ర్యాలీని ప్రశాంతంగా జరుపుకోవాలి ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట ఆగస్టు 25:జిల్లాలోబుధవారం నిర్వహించనున్న మిలాద్- ఉన్-నబి పండుగ ర్యాలీని ప్రశాంతంగాశాంతియుతంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించుకోవాలని నారా యణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముస్లిం కమి టీ సభ్యులు, ప్రజలకు సూచించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ మిలాద్-ఉన్-నబి ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు, పోలీస్ పికెట్లు, ప్రధాన చౌరస్తాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ కులమతాలకు అతీతంగా పండుగను శాంతియుత వాతావరణం లో, సోదరభావంతో నిర్వ హించుకోవాలని ఎస్పీ కోరారు.అలాగే సోషల్ మీడియా వేదికలైన వాట్సా ప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్ తదితరాల్లో ఇతర మతాలు, వర్గాల మనోభా వాలను కించపరిచేలా, రెచ్చగొట్టేలా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎలాంటి అను చిత పోస్టులు, వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించా రు.సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు, సందేశాలపై సోషల్ మీడియా మానిట రింగ్ సెల్ ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పోస్టులు, సందేశాలు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటాలి

**సర్పంచ్ రఘునాథ్ రెడ్డి**



నారాయణ పేట ఆగష్టు 25 :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదే శాల మేరకు మంగళవారం ?మాగనూర్ మండలం లోని మందిపల్లి గ్రామంలో 'వన మహోత్సవం' కార్యక్రమా న్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పర్యావ రణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో సర్పంచ్ రఘునా థ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కురుమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రఘు నాథ్ రెడ్డి మాట్లాడుతూ ? పచ్చని చెట్లు ప్రగతి కి మెట్లు అని అన్నారు, , పర్యావరణని పరిరక్షించే విదంగా కృషి చేస్తామని తెలిపారు, ?అఖిల పక్షం నాయకులు వెంకటేష్ చారి,కావాలి రంగప్ప,దొడ్ల అంజిరెడ్డి,?గ్రామ పెద్దలు గంప వెంకటప్ప, మక్తల్ నరసింహులు, రాము, శాలం, గండోలి అశోక్, గంప అంజప్ప, కురవ హనుమంతు మరియు తదితరులు పాల్గొన్నారు,

# నెలలు గడుస్తున్నా సర్టిఫికెట్లు దరఖాస్తుదారుల ఇబ్బందులు...

ఇల్లందు: లోకల్ గైడ్: ఇల్లందు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన రెండు నెలలుగా ఎన్నికల ప్రత్యేక కార్యాలయానికి దూరంగా ఉన్న రెవెన్యూ సిబ్బంది దరఖాస్తు దారులను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి కుల ఆదాయ రెసిడెన్షియల్ తదితర ధ్రువీకరణ పత్రాలు అందకపోవటంతో అవసరమైన పనులకు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల తాము ఎంతో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌన్సెలింగ్ సమయానికి అనుకున్న ధృవీకరణ పత్రాలు అందకపోవడంతో సీట్లను సైతం నష్టపోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. సర్ కార్యక్రమం ముగిసినప్పటికీ రెవెన్యూ సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు. దరఖాస్తులు సంబంధిత అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో తమ పనులు నిలిచిపోతున్నాయని వాపోతున్నారు.ప్రత్యేకంగా ఆర్ఐ, జీపీఓల పనితీరుపై పలువురు దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్టిఫికెట్ల కోసం పలుమార్లు కార్యాలయానికి వచ్చినా సరైన సమాచారం అందడం లేదని, తమ దరఖాస్తుల పరిస్థితి ఏమిటో తెలియక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం జాప్యం కొనసాగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పగలంతా సర్వేల పేరిట బయటికి వెళ్లొస్తున్న రెవెన్యూ సిబ్బంది సాయంత్రం మూడు తర్వాతనే తమ అందుబాటులో ఉంటామని ప్రత్యేకంగా బోర్డులు పెట్టడం కూడా ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. ఉదయం కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు సాయంత్రం ఏడు ఎనిమిది గంటలకు ఉండాల్సి వస్తుందని ఇది ఎక్కడ ఎప్పుడు చూడలేదని దీనిపై ఉన్నతాధికారులు పర్యవేక్షించి ఒక రోజు కాకపోయినా ఒక రోజైనా కార్యాలయంలో పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించాలి విధంగా చూడాల్సిన అవసరం ఉందని వేడుకుంటున్నారు ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలి...

# రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి




ఖమ్మం, ఆగస్టు- 25: లోకల్ గైడ్:రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం -- పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూఅధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ విద్యపై అధ్యయనానికి తెలంగాణ రక్షణ సేన కమిటీ

**జీవో 97 తర్వాత పర్యవసానాలు.. స్కిల్ యూనివర్సిటీలో విలీనంతో తలెత్తే దుష్పరిణామాలపై స్టడీ చేయనున్న కమిటీ**

**వారం రోజుల్లోగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత**




హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్య కొనసాగింపు, ఆవశ్యకతపై అధ్యయనం చేయడానికి తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పలువురు విద్యావేత్తలు, పార్టీ నాయకులతో కమిటీ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 తీసుకువచ్చి స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి పాలిటెక్నిక్ విద్యను చేర్చడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. విద్యార్థులంతా రోడ్లపైకి వచ్చి వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. జీవో 97ను రద్దు చేయాలని, శక్తి (కార్మిక శాఖ) పరిధిలోకి పాలిటెక్నిక్ విద్యను చేర్చవద్దని డిమాండ్ చేస్తున్నారు. స్కిల్ యూనివర్సిటీ నుంచి ప్రమోటర్లు తప్పుకుంటే తమ భవిష్యత్ ఏమవుతుందని ఆందోళన చెందుతున్నారు.విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో పాలిటెక్నిక్ విద్యను ప్రస్తుతం ఉన్న విధానంలోనే కొనసాగించడం, జీవో 97తో తలెత్తే దుష్పరిణామాలు, శక్తి (కార్మిక శాఖ) పరిధిలోకి పాలిటెక్నిక్ విద్యను చేర్చితే ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయనే అంశాలపై అధ్యయనం చేసేందుకు కమిటీ ఏర్పాటు చేస్తున్నామని కవిత ప్రకటించారు. పలువురు విద్యవేత్తలు, విద్యారంగంలో పని చేస్తున్న తెలంగాణ రక్షణ సేన నాయకులను కమిటీలో సభ్యులుగా నియమించామని తెలిపారు. కమిటీ సభ్యులు పాలిటెక్నిక్ విద్యపై సమగ్ర అధ్యయనం చేసి వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సూచించారు.

**కమిటీ సభ్యుల వివరాలు :**

1) దూగుంట్ల నరేశ్ (ప్రజాపతి2) మోరం వీరభద్రారావు3) సురభి4) కొంగర ధరణి రాణి5) కోట్ల మహేందర్ రెడ్డి (కనిష్క)6) ఊదరి చంద్రమోహన్ గౌడ్7)నడిపల్లి వెంకటేశ్వర్ రావు

# రూ.10 కోట్ల విలువైన ధాన్యం వ్యవహారంపై విచారణ జరపాలి

**ఔతన రైస్‌మిల్ పేరుతో ఇతరులు ధాన్యం తీసుకున్నారంటూ యజమాని ఆరోపణలు**

**మంథని పౌరసరఫరాల వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోరిన పవన సుత రైస్‌మిల్ యజమాని రవికాంతి పవన్‌కుమార్**




హైదరాబాద్, ఆగస్టు 25 (లోకల్ గైడ్ ప్రతినిధి)మంథని ప్రాంతంలో తన రైస్‌మిల్ పేరును ఉపయోగించి సుమారు రూ.10 కోట్ల విలువైన వరి ధాన్యాన్నిఇతరులుతీసుకుని, దానినివినియోగించడంతో పాటు ఇతరులకు విక్రయించారని పవన సుత రైస్‌మిల్ యజమాని రవికాంతి పవన్‌కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.తనకు సంబంధం లేకుండా శ్రీ లక్ష్మి రైస్‌మిల్ యజమాని వొల్లాల సత్యనారాయణ, వొల్లాల నవీన్ తదితరులు తన రైస్‌మిల్ పేరును ఉపయోగించి 2021--22 సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన వరి ధాన్యాన్ని తీసుకున్నారని పవన్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న వారు తన రైస్‌మిల్ పేరును ఉపయోగించుకుని బ్లాక్‌లిస్ట్ నుంచి బయటపడేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు.వరదల సమయంలో పంచనామాపై అభ్యంతరం2022 జూలైలో మంథని ప్రాంతంలో సంభవించిన భారీ వరదల సమయంలో ధాన్యానికి సంబంధించి నిర్వహించిన పంచనామా సక్రమంగా జరగలేదని పవన్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై అధికారులను ఆశ్రయించడంతో పాటు తెలంగాణ హైకోర్టును కూడా ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. అనంతరం వివిధ దశల్లో అదనపు కలెక్టర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీఎస్ఓ, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు.తన పేరుతో సంతకాలు చేశారంటూ ఆరోపణతన రైస్‌మిల్ పేరుతో నిర్వహించిన కార్యకలాపాలకు సంబంధించిన మొబైల్ ఫోన్ షీట్లలోని సంతకాలు తాను చేయలేదని, ఇతరులే తన పేరుతో సంతకాలు చేశారని పవన్‌కుమార్ ఆరోపించారు. అంతేకాకుండా తన రైస్‌మిల్ లెటర్‌హెడ్‌లు, స్టాంపులను కూడా ఇతరులు ఉపయోగించారని పేర్కొన్నారు. ఈ అంశాలపై అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని వెల్లడిఈ వ్యవహారంపై మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని పవన్‌కుమార్ తెలిపారు. రామగుండం ఏసీబీ, డీఐజీని కూడా కలిసి సమస్యను వివరించినట్లు చెప్పారు. 2026 జూలై 25న చేసిన పోలీస్ ఫిర్యాదు ప్రతిని అధికారులకు అందజేసినట్లు వెల్లడించారు.పాత పత్రాల్లో ధాన్యం నిల్వకు ఆధారాలున్నాయని వాదన2021 నవంబర్ 30, 2022 మే 15, 2022 జూలై 16 తేదీలకు సంబంధించిన పత్రాల్లో శ్రీ లక్ష్మి రైస్‌మిల్ ప్రాంగణంలో వరి ధాన్యం ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని పవన్‌కుమార్ తెలిపారు. ఈ పత్రాలను పరిశీలిస్తే అసలు ధాన్యం ఎక్కడ ఉంది, ఎవరి ఆధీనంలో ఉంది, ఏ రైస్‌మిల్ పేరుతో ధాన్యం తీసుకున్నారు అనే అంశాలు స్పష్టమవుతాయని పేర్కొన్నారు.అలాగే శ్రీ లక్ష్మి రైస్‌మిల్ యాజమాన్యానికి సంబంధించిన పత్రాలు, ఇతర వ్యక్తులతో జరిగిన ఒప్పందాలు, నోటరీ పత్రాలు తదితరాలను కూడా అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. సంబంధిత గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇచ్చిన లేఖల ప్రతులను సైతం తన ఫిర్యాదుతో జత చేసినట్లు చెప్పారు.పౌరసరఫరాల అధికారుల పాత్రపైనా విచారణ కోరుతూతాను పలుమార్లు వ్యక్తిగతంగా అధికారులను కలిసి సమస్యను వివరించినప్పటికీ తగిన స్పందన రాలేదని పవన్‌కుమార్ ఆరోపించారు. తన రైస్‌మిల్ పేరుతో ధాన్యం సరఫరా జరిగిన విధానం, సంబంధిత రికార్డులు, సంతకాలు, మొబైల్ షీట్లు, ధాన్యం తరలింపు వివరాలు తదితర అంశాలపై విచారణ జరపాలని కోరారు.నేడు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంఈ వ్యవహారంపై తన వద్ద ఉన్న పత్రాలు, ఆధారాలను మీడియా ముందు వెల్లడించేందుకు ఆగస్టు 25న మధ్యాహ్నం 12 గంటలకు సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పవన్‌కుమార్ తెలిపారు. పత్రికా విలేకరులు, మీడియా ప్రతినిధులు సమావేశానికి హాజరై వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తన రైస్‌మిల్ పేరును దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, తనకు న్యాయం జరిగేలా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని పవన్‌కుమార్ కోరారు. తన ఫిర్యాదుతో పాటు ఒప్పందాలు, అదనపు కలెక్టర్‌కు సంబంధించిన పత్రాలు, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు తదితర ఆధారాల ప్రతులను సమర్పించినట్లు ఆయన తెలిపారు."ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి నాకు న్యాయం చేయాలి" అని పవన సుత రైస్‌మిల్ యజమాని రవికాంతి పవన్‌కుమార్ అధికారులను కోరారు.

## హాఫీజ్‌పేట్ లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్ స్వర్ణకుమారి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. స్వర్ణ కుమారి హాఫీజ్‌పేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు, అవసరమైన మందులు ఆరోగ్య సలహాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్ఓ అధికారులను ఆదేశించారు..ప్రజారోగ్య పరిరక్షణలో అర్బన్ హెల్త్ సెంటర్ల పాత్ర కీలకమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని డా. స్వర్ణ కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రోగ్రాం అధికారి అక్రమ్ నేషనల్ హెల్త్ మిషన్ అధికారిణి డాక్టర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ 109వ జయంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.బీపీ మండల్ 109వ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో విగ్రహానికి ఘనంగా బీసీ సంక్షేమ సంఘం కుల సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు .బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిరియాల యాదగిరి, కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ ముఖ్యమంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ బిపి మండల్ చైర్మన్గా వ్యవహరిస్తూ 42 సూత్రాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నా గొప్ప నాయకుడు 27% రిజర్వేషన్లను సాధించిన ఘనుడు మిగతా సూత్రాలు అమలు చేసేంతవరకు బహుజనులేకమై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు. బక్కతట్ల వెంకన్న యాదవ్.పట్టణ అధ్యక్షులు బిసి పుట్టా వెంకన్న గౌడ్ . ముప్పిడి మల్లికార్జున్ యాదవ్.గజ్జి అజయ్ కుమార్ .సుంకరబోయిన శివ యాదవ్ మల్లబోయిన సతీష్ యాదవ్. పున్న వీరేశం .లకటాపురం వెంకన్న. నారా బోయిన వేణు యాదవ్ గొట్టే సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ రాజర్షిషా
## మొక్కలతోనే స్వచ్ఛమైన వాతావరణం: ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుపర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామ సమీపంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన మొక్కలను నాటి నీరు పోసి పచ్చదనం ప్రాముఖ్యతను చాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం 'వికసిత్ భారత్ -2047 లక్ష్యం సాధన ధ్యేయంగా "మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం" అని పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ బుస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్తు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుపుస్తకాలను ఇష్టంగా చదివినవారే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. మంగళవారం నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పుస్తక పఠనం వల్ల సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని, ప్రతి ఒక్కరిలో మంచి ఆలోచనలు పెంపొంది గ్రామాలు ఆదర్శంగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ లైబ్రరీ తరహాలోనే రాబోయే రోజుల్లో వివిధ ప్రాంతాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను సైతం అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. చదువు ప్రతి ఒక్కరికీ కీలకమని, యువత తమ కలలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించిన వాగ్ధారిలోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో 4 వేర్వేరు విభాగాలుగా చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రాక్టర్‌ను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డీఎల్‌పీఓ ఫణిందర్, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టునేరడిగొండ మండలంలోని జలపాతానికి సమీపంలో రూ. 3.5 కోట్ల వ్యయంతో చేపట్టిన కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఈ పర్యటనలో పనుల ప్రగతిని సమీక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, రిసార్ట్స్ ప్రాంగణంలో పర్యాటకులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, అదనపు సౌకర్యాలపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బోటింగ్ పాయింట్ వద్ద పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలోగా పూర్తి



చేయాలని స్పష్టం చేశారు.అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రిసార్ట్ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు.ఈ పర్యటనలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఆంజనేయులు, జిల్లా టూరిజం అధికారి రవి కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ, డిఆర్డీఓ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన దివ్యకు జోగు రామన్న అభినందనలు



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుఆదిలాబాద్ పట్టణానికి చెందిన వర్ష, కిరణ్ దంపతుల కుమార్తె దివ్య టైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మాజీ మంత్రి జోగు రామన్న హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం దివ్య నివాసానికి చేరుకున్న జోగు రామన్న ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, చిన్న వయసులోనే టైక్వాండోలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. దివ్య సాధించిన విజయం ఆదిలాబాద్ పట్టణానికి, తల్లిదండ్రులకు, కోచ్‌లకు గర్వకారణమని పేర్కొన్నారు.దివ్య ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆదిలాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ చూపుతున్న యువత, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జోగు రామన్న పిలుపునిచ్చారు..మాజీ కౌన్సిలర్ రామేశ్వర్, నల్ల మహేందర్, సంజయ్, విట్టల్, ప్రకాష్, అంబదాస్,వికాస్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన

సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాధాన్యతా క్రమంలో సివిల్ పనులు చేపట్టాలి

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

వైద్య ఆరోగ్య శాఖలో మౌళిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు- 25: లోకల్ గైడ్:జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌళిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌళిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్‌ల పనితీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం



చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టాల్సిన సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం రోగుల సేవలకు అత్యవసరంగా అవసరమైన సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను అత్యంత సమర్థవంతంగా, పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ పనులకు సంబంధించి సుమారు రూ. 5.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినందున వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏరియా ఆసుపత్రులకు పరికరాల కొనుగోలుకు నిధులుసత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాల కోసం మొదటి దశలో రూ. 30 లక్షల చొప్పున, కల్లూరు సి.హెచ్.సి. కి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య పరికరాల ఎంపికలో ఒకే పరికరంతో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండేలా చూడాలని అన్నారు. పరికరాలకు గ్యారెంటీతో పాటు ప్రాథమిక నిర్వహణ, సర్వీసింగ్‌కు సంబంధించి హామీ ఉండేలా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు.కెనరా బ్యాంకు ద్వారా 10 ఆర్ఓ ప్లాంట్లు అందించేందుకు ముందుకు వచ్చినందున వాటిని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అవసరమైన ఇతర ఆసుపత్రుల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సివిల్ మౌళిక వసతుల అవసరం ఉన్న ఆసుపత్రుల్లో తక్కువ వ్యయంతో, వేగంగా ఏర్పాటు చేయగల ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణా లను అవసరమైన చోట వినియోగించాలని అన్నారు. సివిల్ పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు.ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలిఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేరని, వైద్యుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయని ఫిర్యాదులు రావడం నివారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వైద్యుడు సమయానికి విధులకు హాజరై, ప్రత్యామ్నాయ షిఫ్ట్ వైద్యుడు వచ్చే వరకు విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలకు వైద్యుడు అందుబాటులో లేరనే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు.అవసరం లేని డిప్యూటేషన్లను నివారించాలని, రోగుల అవసరాలు ఉన్నప్పుడు మాత్రమే డిప్యూటేషన్లు ప్రతిపాదించాలని అన్నారు. డిప్యూటేషన్ల విషయంలో పరిపాలనా అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి సిఫార్సులకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హుల వివరాలను వెంటనే పంపాలిప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నందున, జిల్లాలోని అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా అవసరమైన సమాచారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వెంటనే పంపించాలని సూచించారు. అర్హతల పరిశీలన, అవసరమైన ధృవీకరణ ప్రక్రియను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, ఒక్క అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం నుంచి మినహాయించ బడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రుల సమస్యలను వెంటనే నివేదించాలిఆసుపత్రుల్లో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత లేదా ఇతర మార్గాల ద్వారా సమస్యలు తనకు తెలిసే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయి అధికారులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక సంస్థల ద్వారా ఆసుపత్రులను శుభ్రపరిచేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఒక వారం ఆసుపత్రులు, మరో వారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను శుభ్రపరిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.అన్ని ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలిఅన్ని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేసి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ల్యాబ్ టెక్నీషియన్ల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. అవసరమైన చోట తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించేందుకు అనుమతి పొందేలా ప్రతిపాదనలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.క్షేత్ర స్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.24 పి.హెచ్.సి. ల్లో రూ. 520.18 లక్షలతో సివిల్ పనులుఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులను చేపట్టేందుకు సుమారు రూ. 520.18 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను అధికారులు రూపొందించినట్లు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 2 పి.హెచ్.సిలు, ఒక యు.పి.హెచ్.సి., 7 ఏఏఎం కేంద్రాల్లో ఎన్క్వాస్ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన పనులను చేపట్టేందుకు రూ. 9.918 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పి.హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 46.57 లక్షలు, సబ్ సెంటర్లకు అవసరమైన పరికరాల కోసం రూ. 9.42 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.197 సబ్ సెంటర్ కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులకు రూ. 2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలపగా, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన కనీస మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా పనులను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. రాజశేఖర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ శాఖ, స్థానిక సంస్థలు, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## సాయిబాబా ఆలయంలో శివ పంచాయత, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టుఆదిలాబాద్: పట్టణంలోని శాంతినగర్‌లో గల సాయిబాబా ఆలయంలో శివ పంచాయత సహిత నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం మాజీ మంత్రి జోగు రామన్న ఆలయానికి చేరుకుని ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి జోగు రామన్నను శాలువాతో ఘనంగా సత్కరించి, మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. బుధవారం విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సంతోష్, ధారవేణి రాము, సలేంద్ర రాజు, దార్ల ప్రభాకర్, సంజు, అన్నదానం జగదీశ్వర్.బండారి దేవన్న,రవీందర్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో గవర్నర్ కు ఘన స్వాగతం

నిజామాబాదు కు ఒక పర్యటనకు రాష్ట్ర గవర్నర్ సి.శివ్ ప్రతాప్ శుక్లా కు ఘన స్వాగతం లభించింది.



మంగళవారం ఉదయం 10.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ కు చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ హాజరయ్యారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ వద్ద గవర్నర్ కు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ సురేష్ తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కాన్వాయ్ ద్వారా గవర్నర్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకోగా, పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.అనంతతం జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకున్నారు. జాతీయ, రాష్ట్ర గేయాలపన అనంతరం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పసుపు రైతులతో భేటీ అయ్యారు. ఎం.పీ అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, పసుపు బోర్డు చైర్మన్ పి.గంగారెడ్డి, సెక్రటరీ ఎన్.భవానీశ్రీ, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్ తదితరులతో కలిసి సునేహరి మిట్టి అభియాన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించాలంటూ బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్



లోకల్ గైడ్ ఆగస్టు 25 బయ్యారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నిధుల కేటాయింపుపై బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నలు29 గ్రామ పంచాయతీలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి: బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ బయ్యారం మండలంలోని 29 గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించాలంటూ బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్ నాయక్ ప్రశ్నించారు. కొత్తపేట, గంధంపల్లి గ్రామాలకు సుమారు రూ.4 కోట్ల మేర నిధులు వచ్చినట్లు పేర్కొంటూ, మిగతా గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపులో ఎందుకు వివక్ష చూపుతున్నారని ఆయన ప్రశ్నించారు."ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి గ్రామ ప్రజల పట్ల సమాన బాధ్యత ఉండాలి. ఓటు వేసిన గ్రామమా, వేయని గ్రామమా అనే తేడా లేకుండా అన్ని గ్రామాలకు అభివృద్ధి నిధులు అందాలి. 29 గ్రామాల ప్రజలు కూడా ప్రభుత్వానికి సమానమే. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల కోసం ప్రతి గ్రామానికి న్యాయమైన వాటా దక్కాలి" అని ఆయన అన్నారు.అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలను సమానంగా చూడాలని, నిధుల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ మలక్పేట్ యశోదా హాస్పిటల్ లో ఆర్థ్రోస్కోపిక్ రొటేటర్ కఫ్ రిపేర్ సర్ అక్రోమియల్ డీకంప్రెషన్ ఎంజీహెచ్ఎల్ ఐజిహెచ్ఎల్ క్యాప్సులర్ రిలీజ్తో డబుల్ రో రిపేర్ విజయవంతం




ఖమ్మం,ఆగస్టు,25: లోకల్ గైడ్:ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ , స్పోర్ట్స్ ఇంజ్యూరీస్ డ ఆర్థ్రోస్కోపీ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం , డాక్టర్ జు నరేష్ మాట్లాడుతూ భుజంలో నొప్పి వస్తే వయసు ప్రభావమో , ఎక్కువగా పనిచేయడం వల్లనో లేదా సాధారణ కండరాల నొప్పిగానో భావించి చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు . అయితే నొప్పి తగ్గకుండా కొనసాగుతూ చెయ్యి పైకి ఎత్తడం లేదా కదిలించడం కష్టంగా మారితే అది రొటేటర్ కఫ్ టియర్ కావచ్చు . భుజం కీలును స్థిరంగా ఉంచడంతో పాటు చెయ్యి కదలికలకు సహాయపడే టెండన్లు చీలిపోవడాన్ని రొటేటర్ కఫ్ టియర్ అంటారు . దీనికి సకాలంలో చికిత్స అందిందకపోతే చీలిక మరింత పెరిగి నొప్పి , బలహీనత , భుజం కదలికలు తగ్గిపోవడంతో పాటు రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారవచ్చు . సకాలంలో ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించి అత్యాదునిక ఆర్థ్రోస్కోపిక్ చికిత్స తీసుకోవడం ద్వారా దెబ్బతిన్న టెండన్లు సరిచేసి భుజం పనితీరును పునరుద్ధరించవచ్చు . ఇటువంటి సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 57 ఏళ్ల పులిచింతల బాశమ్మకు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యబృందం విజయవంతంగా చికిత్స అందించింది . ఆమె కొంతకాలంగా కుడి భుజంలో నిరంతర నొప్పితో పాటు చెయ్యి కదలికలు తగ్గిపోవడంతో బాధపడుతున్నారు . సమగ్ర వైద్య పరీక్షలు , అవసరమైన పరిశోధనల అనంతరం ఆమె కుడి భుజంలో రొటేటర్ ఆఫ్ టియర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు . టెండన్ చీలిక స్వభావంతో పాటు భుజం కదలికలు పరిమితం కావడాన్ని పరిగణనలోకి తీసుకుని , దెబ్బతిన్న రొటేటర్ కఫ్ను సరిచేసి భుజం కదలికలను మెరుగుపరిచేందుకు అత్యాధునిక ఆర్థ్రోస్కోపిక్ రిపేర్ చేయాలని వైద్యబృందం నిర్ణయించింది . రొటేటర్ కఫ్ రిపేర్ తర్వాత విజయవంతంగా కోలుకోవడం . ప్రణాళికాబద్ధమైన పునరావాసం కూడా అంతే కీలకం . ప్రారంభ దశలో భుజాన్ని తగిన విధంగా స్థిరంగా ఉంచడం , ఆ తర్వాత నిపుణుల పర్యవేక్షణలో క్రమంగా కదలికల వ్యాయామాలు , ఫిజియోథెరపీ చేయడం ద్వారా భుజం కదలికలు , పనితీరును తిరిగి పొందవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ సందీప్ , నాగార్జున , జాన్ బాబు , అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ యశోద మెడికల్ సెంటర్ మరియు పేషెంట్ భాషమ్మ , అటెండర్ బిందు పాల్గొన్నారు .

## కెపాసిటర్ బ్యాంకులతో వోల్టేజ్ మెరుగుదల.

విద్యుత్ నష్టాల తగ్గింపుఅదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు అవసరాన్ని తగ్గిస్తున్న కెపాసిటర్ బ్యాంక్స్

టిజిఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెల్లడి

**ఖమ్మం, ఆగస్టు,25: లోకల్ గైడ్:వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో మోటర్ల కారణంగా ఏర్పడే రియాక్టివ్ పవర్ డిమాండ్ను నియంత్రించేందుకు 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 2 ఎం వి ఆర్కెపాసిటర్ బ్యాంకులు-62, 1 ఎంఈఏఆర్కెపాసిటర్ బ్యాంకులు-62, సబ్‌స్టేషన్లలో , 11 కేవీ ఫీడర్ల వద్ద కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశామని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి చెప్పారు. గ్రామీణ విద్యుత్ ఫీడర్లపై ఇండక్షన్ లోడ్ అధికంగా ఉండటం వలన పవర్ ఫ్యాక్టర్ తగ్గి, విద్యుత్ ప్రవాహం మరింత మెరుగుపడుతుందని అన్నారు. సర్కిల్ పరిధిలో గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఏర్పాటు చేశామని వివరించారు.రైతాంగానికి నాణ్యమైన, స్థిరమైన వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సాంకేతిక విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గాయని చెప్పారు. కెపాసిటర్ బ్యాంకుల ద్వారా పిటిఆర్ సామర్థ్యం ఉపశమనం అవుతోంది అన్నారు. దీంతో అనేక ప్రాంతాల్లో వెంటనే అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫీడర్ చివరి ప్రాంతాల్లో వోల్టేజ్ ప్రొఫైల్ మెరుగుపడుతుందని ఎస్ఈ వివరించారు. ఫలితంగా వ్యవసాయ పంపుసెట్లతో పాటు ఇతర వినియోగదారులకు కూడా మరింత స్థిరమైన వోల్టేజ్ అందుతుందని అన్నారు. ముఖ్యంగా అగ్రికల్చర్ ఫీడర్లలో సమస్య రాకుండా కెపాసిటర్ బ్యాంకులు, వోల్టేజ్ బూస్టర్లు పెట్టడం వలన రైతాంగానికి మెరుగైన విద్యుత్ అందుతుందన్నారు .**

## ఏళ్లు గడుస్తున్నా డ్రైనేజీ సమస్య తీరదా...? డ్రైనేజీ సమస్యలతో ఎన్నాళ్ళు ఇబ్బందులు పడాలి...

దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను

పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు విన్నవించిన స్థానికులు మహేశ్వరం,



( లోకల్ గైడ్ ) : జలపల్లి సర్కిల్లోని (గ్రామంలో) పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో మురుగునీరు ఏరులై పారుతుండటంతో ముక్కుపూటలదిరే దుర్వాసన, దోమల విజృంభణతో నానా యాతన పడుతున్నామని పలువురు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఇక సాయంత్రం అయితే చాలు దోమల దండయాత్రతో తలుపులు కిటికీలు మూసుకోవాల్సిన దుస్థితి నెలకొందంటున్నారు. ఒకప్పుడు బాలాపూర్ మండలం జెల్ పల్లి గ్రామం గ్రామంగా ఉన్నప్పటి పరిస్థితిలే జిహెచ్ఎంసిలో విలీనమై అదే పరిస్థితి ఉందని నాయకులు, అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై ఆయా కాలనీలో వాసులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సరే చూస్తాం... చేస్తాం అనే మాటలు తప్ప ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించిన దాఖలాలే లేవని ఆరోపిస్తున్నారు. చాలా కాలంగా వేంకటేశ్వర కాలనీ, వాదేహీ ముస్తఫా, గ్రీన్ హోమ్స్ కాలనీల్లో డ్రైనేజీ సమస్య మరింత తీవ్రంగా ఉందని ఆయా కాలనీల వాసులు వాపోయారు. జల్ పల్లి సార్లు కమిషనర్ దృష్టికి



తీసుకెళ్లినా ఫలితం లేక పోవడంతో శంషాబాద్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన్నట్లు ఆయా కాలనీల వాసులు తెలిపారు . దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# నశాముక్త సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కీలకం

నిజామాబాద్‌లో యాంటీ డ్రగ్ అవగాహన

కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 25: నశాముక్త సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావానికి యువత దూరంగా ఉండి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, నవకల్పన, దేశసేవ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ లోని భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లోనషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగానిర్వహించిన 'యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి' గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నశాముక్త భారత్ అభియాన్' విస్తృత ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటోందన్నారు. మాదకద్రవ్యాలపై చట్టపరమైన చర్యలతోపాటు యువతలో అవగాహన, చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం కూడా ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన జూూ+ాజు కార్యక్రమంతోపాటు పోలీసుశాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా విద్యార్థులను చైతన్యవంతం చేయడం మంచి ప్రయత్నమని అన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మాదక, హానికర పదార్థాల లభ్యతను నియంత్రించడంతో పాటు చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.నశాముక్త సమాజం కోసం పోలీసు, యంత్రాంగం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని గవర్నర్ సూచించారు. నిజామాబాద్ పోలీసులు చేపడుతున్న



విస్తృత అవగాహన కార్యక్రమాలు, సమర్థవంతమైన అమలు చర్యలు ప్రశంసనీయమన్నారు.యువతే దేశానికి బలం"యువతలోని శక్తి, ప్రతిభ, కలలే దేశానికి అతిపెద్ద సంపద. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బలి చేయొద్దు" అని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. స్వామి వివేకానంద పిలుపైన 'లేచి నిలబడండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి' అనే సందేశాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.లోహంలాంటి కండరాలు, ఉక్కులాంటి నరాలు, వజ్రంలాంటి సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమన్నారు. అటువంటి అంకితభావం కలిగిన కొద్దిమంది యువకులు కూడా దేశంలో, ప్రపంచంలో గొప్ప మార్పు తీసుకురాగలరని పేర్కొన్నారు.ఆసక్తి, క్షణిక ఆకర్షణ కారణంగా యువత జీవితం తప్పుదారి పట్టే అవకాశం ఉందని గవర్నర్ హెచ్చరించారు. ప్రతి యువకుడు విచక్షణ, ఆత్మనియంత్రణను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలని సూచించారు. మిత్రుల్లో ఎవరైనా నశా వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని ఒంటరిగా వదిలేయకుండా మార్గదర్శనంతో సరైన దారిలోకి తీసుకురావాలని అన్నారు.'నశాకు నో.. జీవితానికి ఎస్' అనే నినాదం కేవలం నినాదంగా కాకుండా ప్రతి యువకుడి జీవిత సంకల్పంగా మారాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్రపిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం సంభాషిస్తూ నమ్మకం, ఆప్యాయతతో వ్యవహరించాలని గవర్నర్ సూచించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా తాను పనిచేసిన సమయంలో నశా వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని స్వయంగా చూశానని తెలిపారు. యువత, కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజం కలసికట్టుగా పనిచేస్తే సామాజిక సమస్యలను సమర్థంగా ఎదుర్కోవచ్చున్నారు.తెలంగాణలోనూ లి'నశాముక్త భారత్ జన ఆందోళన్'లిలో భాగంగా జూన్ 19న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యుల సమక్షంలో విద్యార్థులతో నశాముక్త జీవితం కోసం ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు.నిజామాబాద్ మరింత అభివృద్ధి చెందాలి,నిజామాబాద్ గొప్ప చరిత్ర, సంస్కృతి, సాహిత్య వారసత్వానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. నిజామాబాద్ వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, సమగ్ర అభివృద్ధి రంగాల్లో మరింత ముందుకు సాగాలని గవర్నర్ ఆకాంక్షించారు.ప్రతి పాఠశాల సురక్షితంగా.. ప్రతి యువత చైతన్యవంతంగా.. ప్రతి కుటుంబం నశా దుష్ప్రభావాల నుంచి రక్షితంగా ఉండేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన యువతే బలమైన సమాజాన్ని నిర్మిస్తుందని, బలమైన సమాజమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తుందని గవర్నర్ పేర్కొన్నారు.నశాముక్త తెలంగాణ.. నశాముక్త భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ...నషా తో సర్వం వినాశన మే అని పేర్కొంటూ యువత , విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.అంతకుముందు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాలక్ష మంది సంతకాలు చేసిన యాంటీ డ్రగ్ అవేర్నెస్‌ఫ్లెక్సీ నీ ఆవిష్కరించారు. విద్యార్థులు, యువకులతో నషా ముక్త్ ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ కింద నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు గవర్నర్ మెమెంటో లు అందించి అభినందించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరయ్యారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, నగర మేయర్ ఉమారాణి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా,ఆర్మూర్ ఎమ్మెల్యే శ్రీ పి. రాకేష్ రెడ్డి,నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణం లో ఘనంగా వనమహోత్సవం

వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



లోకల్ గైడ్/ సంగారెడ్డి :పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా అందరూ శ్రమించాలని డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖాళీ స్థలాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, సకాలంలో వర్షాలు కురవడానికి చెట్లే ప్రధాన ఆధారం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే బాధ్యతను కూడా స్థానిక ప్రజలు, యువత తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు . ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు లేదా శుభకార్యాల సందర్భాల్లో కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ ప్రేమికులుగా మారాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ ,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,కౌన్సిలర్ లు శ్రీకాంత్ గౌడ్, వంశీ, సంగీత మహేష్, రమేష్,అశ్విన్ , కాంగ్రెస్ నాయకులు శివుడు,గడ్డం రాజు, ప్రవీణ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యాదవుల మధ్య ఐకమత్యం లేదనే భావనను తీసివేసి మేమంతా ఒకటే అనే భావన ను ఆచరణలో నిరూపించాలి.



లోకల్ గైడ్ ఆగస్టు 25 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని శాఖలు కలిసి ఒకే భావంతో యాదవ్ గా కొనసాగాలి.యాదవులు వివిధ శాఖలుగా విడిపోవడం వలన బలహీన పడతారు. యాదవులు పార్టీ విభేదాలు వదలి కలిసిమెలిసి సోదర భావంతో జీవించాలి. యాదవులు సమిష్టి నిర్ణయం, సమిష్టి ఆలోచన, సమిష్టి ప్రయోజనం దిశగా అడుగులు వేయాలి. యాదవుల మధ్య ఐకమత్యం లేదనే భావనను తీసివేసి మేమంతా ఒకటే అనే భావన ను ఆచరణలో నిరూపించాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి యాదవ సంఘాలన్నీ కలిసి ఒకే వేదికగా యాదవ జాతి ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితి కొరకు రాజీలేని పోరాటం చేయాలి. యాదవులు వివిధ రాజకీయ పార్టీల విభేదాల కారణంగా గొడవలు పడి నష్టపోతున్నారు. యాదవులు వివిధ సంఘాలుగా విడిపోయి ఐకమత్యంగా లేకపోవడం వలన నష్టపోతున్నారు. యాదవులు వ్యక్తిగత ఎజెండాల కోసం కాకుండా, యాదవ జాతి ఎజెండా కోసం పని చేస్తే యాదవ జాతి కోల్పోయిన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. కావున యాదవ జాతి ముందున్న ఏకైక లక్ష్యం ఒక్కటేఅందరం కలిసి మెలిసి ఉండి ఐకమత్యంతో అధికారాన్ని పొందడం. యాదవులు శాకలకతీతంగా పార్టీలకతీతంగా గ్రూపుల కతీతంగాఐకమత్యంతో అవగాహనతోఅన్ని రంగాలలో నూటికి నూరు శాతం అభివృద్ధి చెందాలి. యాదవులు విద్యా, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, సాంస్కృతిక, పారిశ్రామిక, రాజకీయ, వైద్య, వ్యాపార, సినీ, మీడియా, ఆధ్యాత్మిక, సేవా రంగాలలో అభివృద్ధి చెందాలి. యాదవుడా మేలుకో! నీ రాజ్యం నీవే ఏలుకో. జనం మనది బలం మనది ఏకమైతే రాజ్యాధికారం మనదే. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. అడుక్కుంటే అధికారం రాదు, హక్కుగా పోరాడి సాధించుకుందాం రండి. ఎక్కే సింహాసనం మొక్కితే రాదు గుద్ది గుంజుకుందాం రండి. అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే, రాజ్యాధికారాన్ని పోరాడి సాధించుకుందాం రండి. రాజ్యం వీర భోజ్యం వీరుని వరిస్తుంది. యాదవ సోదరీ, సోదరులుయాదవ జాతి హక్కుల కోసం, అభివృద్ధి కోసం, అధికారం కోసం పులులు, సింహాలై గర్జించాలి.యాదవ విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, కవులు ,కళాకారులు, ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, మహిళలు, సమస్త యాదవ జాతి ఉద్యమ బాట పట్టాలి తెలంగాణ యాదవ మహాసభ సూత్రపు రాజు యాదవ్ జిల్లా అధ్యక్షుడు ఆయన తెలిపారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే వన మహోత్సవం లక్ష్యం:

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



లోకల్ గైడ్ /సంగారెడ్డి :వన మహోత్సవంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని తారా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, వాటిని నిరంతరం సంరక్షించి పెద్దవిగా పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెట్లు పెరిగితేనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు.వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, యువత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటుతున్నారని చెప్పారు.అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఇంటి వద్ద ,పరిసరాలలో నాటుకునేలా అవసరమైన మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. దీనివల్ల ప్రతి ఇంటి పరిసరాల్లో పచ్చదనం పెంపొందడంతో పాటు పట్టణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలో నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేపడుతున్నామని, తద్వారా మొక్కల వివరాలను నమోదు చేసి వాటి సంరక్షణపై పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లలితాదేవి, పీసీబీ అధికారి విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ చలపతిరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తహసీల్దార్ జయరాం నాయక్, అటవీ శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్, రబీ 2025--26 సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలి.

సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐకి డెలివరీ చేయడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి: అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్): ఖరీఫ్, రబీ (2025-26) సిఎంఆర్ డెలివరీలను



సకాలంలో పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి సూచించారు. మంగళవారం అయన కస్టమ్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఖరీఫ్, రబీ 2025--26 సంవత్సరాలకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్ ) డెలివరీల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్, రబీ 2025--26కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ డెలివరీలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ముఖ్యంగా రా సీఎంఆర్‌ను భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ )కు డెలివరీ చేయడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. మిల్లర్లు తమ వద్ద ఉన్న పెండింగ్ సీఎంఆర్‌ను వెంటనే డెలివరీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సీఎంఆర్ డెలివరీలలో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి సి ఎస్ ఓ వనజాత, డిఎంసిఎస్ హరీష్ సంబంధిత శాఖల అధికారులు, కస్టమ్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు చివరి గడపకు చేర్చేలా కృషి చేయాలి జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో గవర్నర్

నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 25, ప్రభుత్వ పథకాలు చివరి గడపకు చేర్చేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం నిజామాబాదు జిల్లా పర్యటన లో భాగంగా గవర్నర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జిల్లా అధికారులతో గవర్నర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను గవర్నర్ కు పరిచయం చేశారు. అధికారులు తమ శాఖ చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని గవర్నర్ కు వివరించారు.జిల్లా పై ఎల్ నీనో ప్రభావం ఉందా? వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు క్రాప్ డైవర్సిటీనీ ప్రోత్సహిస్తున్నారా అంటూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ప్రశ్నించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.

## గవర్నర్ కు వీడ్కోలు పలికిన కలెక్టర్, సీ.పీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 25 : నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరై కార్యక్రమాలు ముగించుకుని తిరుగు ప్రయాణం అయిన రాష్ట్ర గవర్నర్ సి.శివ ప్రతాప్ శుక్లా కు జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు గవర్నర్ కు వీడ్కోలు పలికారు. గవర్నర్ వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఉన్నారు.

## మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ లో ఘనంగా వన మహోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 25:పనమహోత్సవం సందర్భంగా నిజామాజాద్ అటవీ శాఖ అధ్వర్వంలో మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్లోని కంపార్ట్మెంట్ నం. 180, మల్లారం బిట్, మల్లారం సెక్షన్, నిజామాబాద్ నార్త్ రేంజ్ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డివిజనల్ ఫారెస్ట్ అఫీనర్ , ఫారెస్ట్ డివిజనల్ అఫీసర్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ , నిజామాజాద్



నార్త్ అటవీ శాఖ సిబ్బంది హాజరయ్యారు. అలాగే మాల్వాపూర్, మల్లారం, గాంధీనగర్, ధర్మారం మరియు చక్రధర్ నగర్ గ్రామాల సర్పంచ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లారం మరియు సెయింట్ జేవియర్ స్కూల్, నిజామాబాద్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా మొక్కలు నాటి, పనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమం ద్వారా హరితపనం పెంపొందించడం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిరిక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించారు.వనమహోత్వవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ సిబ్బందికి అటవీ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు కార్యకర్తలతో మంత్రి శ్రీహరి ముఖాముఖి



నారాయణపేట ఆగస్టు 25:రాష్ట్ర పాడి పరిశ్రమ యువజన క్రీడలు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈ నెల 26న తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సమస్యలు, గ్రామ అభివృద్ధి తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తు న్నారని మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరామ్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ తెలిపారు.మాగనూరు మండలశీ లోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు,బి ఎల్ ఏ లు, సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.నేరడుగాం 9 గంటలకు,నేరేడ్గందొడ్డి9:15 గంటలకు, వర్కూరు 9:30 గంటలకు,వడ్వాట్9:45 గంటలకు ,ఉజ్జెల్లి10::00 గంటలకు,భైరం పల్లి10:15 గంటలకు,మాగనూరు10:30 గంటలకు,ఓబుళాపూర్ 10:45 గంటలకు,అమ్మపల్లి11:00 గంటలకు,కొత్తపల్లి 11:15 గంటలకు,గురురావు లింగంపల్లి11:30 గంటలకు, తాళం కేరి 11::45 గంటలకు,పర్మన్ దొడ్డి12::00 గంటలకు,కోల్పూరు 12::15 గంటలకు, అడివి సత్యవర్ 12::30 గంట లకు, మందిపల్లి12::45 గంటలకు కాంగ్రెస్ నాయకులతో ముఖాముఖి నిర్వహిస్తారని తెలిపారు. సమయపాలన పాటించి ఈ ముఖ్యమైన ఈ కార్యక్ర మానికి హాజరు కావాలని కోరారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు




నారాయణపేట ఆగస్టు 25: విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఈటెల సత్యనారా యణ ఆధ్వర్యంలో మంగళవారం మాగనూర్ మండలంలోని ఓబ్లాపూర్, కొత్తపల్లి, మాగనూరు గ్రామాలలోని వరి, పత్తి,కంది మినీ కిట్లు పంపిణీ చేసి పండించిన పంటలను పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యల పై అవగాహన కల్పించారు. అలాగే ఎల్నినో పరిస్థితులో రైతులు సరైనా నీటి యాజమాన్య పద్ధతులు పాటించి, తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ రైతులు వర్షపు నీటిని వడిసి పట్టేందుకు నీటి గుంతలు తీసుకోవాలని, రసాయన ఎరువులు కొంత వరకు తగ్గించి, నానో యూరియా, నానో డి ఎ పిలు వినియో గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ ఓ తిరుమలేశ్, పవన్, అపర్ణ రైతులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకం జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 25:బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిం చి, వారి ఆర్థిక సాధికారత ను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన బీసీ మహిళలకు కుట్టు మిషన్లు అందించి, ఇంటి వద్దనే కుట్టుపని చేసుకుంటూ స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. పథకానికి అర్హత కలిగిన బీసీ మహి ళల నుంచి ప్రస్తుతం ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరిస్తు న్నట్లు తెలిపారు.

### సెప్టెంబర్ 13 వరకు దరఖాస్తులు

**ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 13, 2026 వరకు కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన బీసీ మహిళలు ఎలాంటి ఆలస్యం చేయకుండా నిర్ణీ త గడువులోగా దరఖాస్తు చేసుకోవాలనిసూచించారు. దరఖాస్తులనర్ స్త్రశీఎఎఎ ఓ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవ చ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో అవసరమైన వివరాలను తప్పులు లేకుం డా నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించా రు.స్వయం ఉపాధికి అవకాశం ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన బీసీ మహిళలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు.**

# రైతు సంక్షేమమే దేశ సౌభాగ్యానికి పునాది

పసుపు విలువ ఆధారిత ఉత్పత్తులతో

రైతుల ఆదాయం పెంచాలి

పసుపు రైతులతో ముఖాముఖిలో రాష్ట్ర

గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాలి

సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన

కార్యక్రమాలను ప్రారంభించిన గవర్నర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 25:రైతుల సంక్షేమమే రాష్ట్ర, దేశ సంక్షేమమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.పసుపు సాగులో ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, బలమైన మార్కెట్ అనుసంధానంతో రైతుల ఆదాయాన్ని పెంచాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం పసుపు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమక్షంలో ''సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను గవర్నర్ ప్రారంభించారు. ఉత్తమ రైతు సంఘాలకు గవర్నర్ మెమంటో లు అందించి అభినందించారు.అనంతరం గవర్నర్ పసుపు రైతులను ఉద్దేశించి మాట్లాడారు.నిజామాబాద్‌కు పసుపు సాగులో ప్రత్యేక గుర్తింపు ఉందని గవర్నర్ అన్నారు. సారవంతమైన నేలలు, రైతుల కష్టంతో ఈ ప్రాంతం దేశంలోని ప్రముఖ పసుపు ఉత్పత్తి కేంద్రంగా ఎదిగిందన్నారు. ఇక్కడ జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు కావడం ఈ ప్రాంత రైతుల చిరకాల ఆకాంక్షకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఇది సాకారం అయ్యిందన్నారు. సాగును లాభదాయకంగా మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. పసుపు కేవలం వ్యవసాయ ఉత్పత్తి మాత్రమే కాదని.. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, నిత్యజీవితంతో ముడిపడిన విలువైన సంపద అని గవర్నర్ పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ వారసత్వానికి పసుపు ప్రతీకగా నిలుస్తోందన్నారు.భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారుగా కొనసాగించడంతో పాటు.. పసుపు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేయడమే జాతీయ పసుపు బోర్డు లక్ష్యమని గవర్నర్ అన్నారు. పసుపు పండించే రైతుకు కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించడంతో పాటు.. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పసుపుకు ప్రత్యేక గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులకు నాణ్యత పెంపు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటకోత అనంతర నిర్వహణపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. బాయిలర్లు, పాలిషర్లు, చిన్నతరహా ప్రాసెసింగ్ యూనిట్లు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు విలువ ఆధారిత ఉత్పత్తుల దిశగా దోహదపడతాయని తెలిపారు. సహజ వ్యవసాయం, ఎగుమతుల ప్రోత్సాహానికి దోహదపడే దూరదృష్టితో 'సునహరీ మిట్టీ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రసాయన ఎరువులు, ఇతర ఇన్‌పుట్లపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా నేల సారాన్ని కాపాడటంతో పాటు.. పర్యావరణ పరిరక్షణ, సాగు వ్యయాన్ని తగ్గించేందుకు సహజ వ్యవసాయం తోడ్పడుతుందని అన్నారు.అవశేష రహిత, నాణ్యమైన పసుపుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని.. నాణ్యతకు ప్రాధాన్యమిస్తే రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు విదేశీ మార్కెట్లకు చేరుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలు రైతులను నేరుగా దేశంలోని ప్రముఖ ఎగుమతిదారులతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గవర్నర్ అన్నారు. మార్కెట్ అవసరాలు, నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులు, పరిశ్రమలు, ప్రభుత్వాలు సమష్టిగా పనిచేస్తే భారత పసుపును ఆసియా, యూరప్, అమెరికా మార్కెట్లలో మరింత బలోపేతం చేయవచ్చని గవర్నర్ అన్నారు.రైతులు కేవలం పంట ఉత్పత్తిదారులు మాత్రమే కాదని.. దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని గవర్నర్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే దేశ సౌభాగ్యానికి పునాది అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, నాణ్యమైన పంటను పండిస్తూ, సమష్టి మార్కెటింగ్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.“అన్నదాత సుఖీభవ” స్ఫూర్తితో రైతు సంపన్నుడిగా, నేల ఆరోగ్యంగా, ప్రపంచ మార్కెట్‌లో భారత్ అగ్రగామిగా నిలిచే వ్యవసాయ వ్యవస్థను నిర్మించాలి అని గవర్నర్ ఆకాంక్షించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ ఈ ప్రాంత పసుపురైతుల నాలుగు దశాబ్దాల కలను నిజామాబాద్ కేంద్రంగాజాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో కేంద్రం నెరవేర్చిందన్నారు. బోర్డు ఏర్పాటు తో పసుపు రైతులకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. పసుపుక్వింటాలు ఇచ్చే రేటు గతం కంటే పెరిగిందన్నారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నగర మేయర్ ఉమారాణి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా,ఆర్మూర్ ఎమ్మెల్యే పి. రాకేష్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి భవానీ శ్రీ,నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## టి జి ఈ జే ఎ సి 27న జిల్లా కేంద్రాల్లో ధర్నా విజయవం తం చేయాలి




నారాయణపేట ఆగస్టు 25:తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం టి జి ఈ జే ఎ సి ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని నారాయ ణపేట జిల్లా చైర్మన్ యం. నర్సింహారెడ్డి పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయు లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమిం చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సానుకూలం గా పరిశీలించి పరిష్కరిం చాలని కోరారు.జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు , అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమి ద్దాం -- 27న ధర్నాను విజయవంతం చేద్దాం" అని నర్సింహారెడ్డి,అడిషనల్ సెక్రటరీ జనరల్ వై.జనార్దన్ రెడ్డి,భాగస్వామ్య సంఘాల బాధ్యులుమధుసూదన్,దామోదర్,రెడ్డప్ప,బాలాజీ ఉదయ్భాను,శ్రీకాంత్,సత్యనారాయణ,బాలాజీ,రమేష్ వివిధ సంఘాల బాధ్యులు ఎం.రఘువీర్,శేఖర్,తిమ్మన్న,నర్సింహారెడ్డి,కళ్యాణ్,రాహుల్,శ్రీనివాస్, అరు ణ,శశికళ పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల గళానికి సీపీఎం అండ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి సాయం చేయాలి: కొండబోయిన నాగేశ్వరరావు




ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 25 ( లోకల్ గైడ్ ) : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వైరా నియోజకవర్గ స్థాయి పాదయాత్ర మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో ప్రారంభమైంది. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు పాల్గొని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే తన తొలి లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పేదలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రజా అవసరాల కోసం నిర్మాణాలు చేపడతామంటూ ఏర్పాటు చేసిన శిలాఫలకం ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని తెలిపారు. విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి అర్హులైన పేదలు, జర్నలిస్టులకు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని, వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో టీడబ్ల్యూజేఎఫ్ చేపట్టే అన్ని ఉద్యమాలకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని కొండబోయిన నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ప్రారంభమైన పాదయాత్రకు సీపీఎం నాయకులు స్వాగతం పలికి కామేపల్లి మండలం వరకు యాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, మక్కా సీతారాములు, బాధావతి శ్రీనివాస్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : విజయ్ నాయుడు



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ విజయ్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతి గ్రామపంచాయతీలో విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు. ప్రకృతి పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరమని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. హరిత తెలంగాణ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం. హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములమవుదాం" అని విజయ్ నాయుడు అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలి అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 25 లోకల్ గైడ్పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించవచ్చని తెలిపారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామం లో డీఎఫ్ఓ నీరజ్, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ ముకుంద రెడ్డి, అధికారులు, గీత కార్మికులతో కలిసి అదనపు కలెక్టర్ విక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలను నాటారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవం కింద చేపట్టిన మొక్కలు నాటేకార్యక్రమంలో భాగంగా రాఘవపూర్‌లో 1,200 ఈత మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు.భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. పచ్చదనాన్నిపెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవి తేజ, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు, గీత కార్మికులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం, శిశుగృహంలో సౌకర్యాలపై న్యాయసేవాధికార సంస్థ పరిశీలన




సిద్దిపేట ఆగస్ట్ 25(లోకల్ గైడ్):సిద్దిపేటలోని బాలసదనం, శిశుగృహాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి కె. సౌజన్య మంగళవారం సాయంత్రం సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ శ్రీ జి. సుదర్శన్ ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా బాలసదనంలోని పిల్లలతో శ్రీమతి కె. సౌజన్య మాట్లాడి వారి బాగోగులు, చదువు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు చదువు ప్రాముఖ్యతను వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అనంతరం శిశుగృహాన్ని సందర్శించి గదులు, పరిసరాలు, పిల్లలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా అనే విషయాన్ని హాజరు పట్టిక ద్వారా పరిశీలించారు. బాలసదనంలోని భోజన నాణ్యత, వంటగది పరిసరాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను కూడా తనిఖీ చేశారు.పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణంతో పాటు నాణ్యమైన భోజనం, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బాలసదనం సిబ్బంది, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం నుంచి ద్వారకా తిరుమలకు రెండు బస్సులు




భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :భద్రాచలం పరిసర ప్రాంతాల నుంచి ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి రెండు బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జంగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మొదటి బస్సు ఉదయం 5 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి ఉదయం 10 గం టలకు ద్వారకా తిరుమల చేరుకుంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 12 గంటలకు ద్వారకా తిరుమల నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు. రెండో బస్సు ఉదయం 6.45 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి 11.45 గంటలకు ద్వారకా తిరుమల చేరుకుంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని వివరించారు. ఈ బస్సులు పాల్వంచ, జగన్నాథపురం, దమ్మపేట, చింతలపూడి మీదుగా ద్వారకా తిరుమలకు రాకపోకలు సాగిస్తాయని డిపో మేనేజర్ తెలిపారు. పెద్దలకు రూ.170, పిల్లలకు రూ.90 చొప్పున చార్జీ ఉంటుందని పేర్కొన్నారు. ద్వారకా తిరుమల వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ జంగయ్య కోరారు.

## మహేశ్వరంలో పీ ఐ బి ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌పై 'మీడియా వర్క్‌షాప్.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): మాదకద్రవ్యాల నివారణ చట్టాన్ని అమలు చేయడం ద్వారానే కాకుండా సమాజం యొక్క సమిష్టి బాధ్యత, కృషి ఎంతో అవసరమని మహేశ్వరం జోన్ డిసిపి కే.నారాయణ రెడ్డి తెలిపారు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరంలో మీడియా ప్రతినిధుల కోసం 'నషా ముక్త్ భారత్ అభియాన్' (ఎన్ఎంబీఏ) – మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంపై 'వార్తా' అనే మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహేశ్వరం జోన్ డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, ఈగిల్ ఫోర్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్, ఐపీఎస్, పీఐబీ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డా. మానస్ కృష్ణకాంత్, మహేశ్వరం ఎంపీడీఓ ఎన్. శారదమ్మ లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేశ్వరం జోన్ డీసీపీ మాట్లాడుతూ...కేవలం చట్టాన్ని అమలు చేయడం ద్వారా మాత్రమే మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోలేమని దీనికి సమాజం యొక్క సమిష్టి భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా ను ఎదుర్కోవడానికి స్థానిక పోలీసులతో పాటు తెలంగాణలోని ఎస్ఐడి, ఆక్టోపస్, సిఐఎస్ఎల్, ఈగిల్ ఫోర్స్ వంటి బలమైన ప్రత్యేక దళాలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, సహచరులు అప్రమత్తంగా ఉంటూ సకాలంలో సమాచారాన్ని పంచుకోవడం ద్వారా కొంత వరకు నివారించవచ్చునన్నారు. విద్యాసంస్థలు, యావత్తు సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుంచి రక్షించడం అనేది కేవలం శాంతిభద్రతల ప్రాధాన్యత మాత్రమే కాదని, వారి ఆరోగ్యం, నైపుణ్యాలు, ఉత్పాదకతను కాపాడటానికి కూడా ఇది అత్యవసరం అని పేర్కొన్నారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' వంటి కార్యక్రమాలు మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారాయన్నారు. మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని నిర్మించడానికి ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ధృవీకరించబడిన సమాచారాన్ని మీడియా, వార్త కథనాల ద్వారా ప్రచారం చేయాలని కోరారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను ఎత్తి చూపడం తో పాటు కౌన్సెలింగ్ చేయాలని మీడియా సిబ్బందిని కోరారు.మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి సమన్వయ ప్రయత్నాలను ఈగిల్ ఫోర్స్ హైలైట్ చేస్తుంది. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న తెలంగాణ ఈగిల్ ఫోర్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రావుల గిరిధర్ (ఐపీఎస్) మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది ఒక వ్యక్తిగత లేదా కుటుంబ సమస్య నుంచి తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతలు, జాతీయ భద్రతా సవాలుగా పరిణామం చెందిందన్నారు. దీనికి సంబంధిత వర్గాలందరి సమన్వయ చర్యలు ఎంతో అవసరమన్నారు. జనవరి నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఈగిల్ ఫోర్స్ సుమారు 8,000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుందని, అలాగే సుమారు 22 రకాల శిక్షణా కార్యక్రమాల ద్వారా 30,000 మందికి పైగా పోలీసు సిబ్బంది, ఇతర శాఖల అధికారులకు శిక్షణ ఇచ్చిందని ఆయన తెలియజేశారు.ఈ సామూహిక ప్రయత్నంలో మీడియాకు కీలక పాత్ర ఉందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లో మైనర్ల గుర్తింపును కాపాడుతూ, మాదకద్రవ్యాలు వాడేవారి వ్యక్తిగత వివరాలను అనవసరంగా బహిర్గతం చేయకుండా వార్తలు అందించాలని మీడియా నిపుణులను కోరారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హైదరాబాద్ పీ ఐ బి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ "మాదకద్రవ్యాల దుర్వినియోగం ఇకపై కేవలం వ్యక్తిగత లేదా కుటుంబ సమస్య మాత్రమే కాదని ఇది ఒక తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతలు, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించిందన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా జర్నలిస్టులకు కచ్చితమైన సమాచారం, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ పద్ధతులను అందించడం పిఐబి లక్ష్యమన్నారు. జర్నలిస్టులు వక్తలతో సంభాషించి కార్యాచరణ సమస్యలు, పునరావాస సేవలకు ప్రాముఖ్యత, మాదకద్రవ్యాలకు సంబంధించిన కథనాలను రిపోర్ట్ చేయడంపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సమావేశంలోలో పిఐబి హైదరాబాద్ మీడియా, కమ్యూనికేషన్ అధికారిణి వర్గంటి గాయత్రితో పాటు సుమారు 60 మంది మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాజకీయ భిక్షతోనే రేగా ఎదిగారు.. సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడే నైతిక స్థాయి లేదు

"ప్రజల ముందుకు రాకుండా ఇప్పుడు ర్యాలీలతో హడావుడి ఎందుకు?"




కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. "ఏం సాధించారని ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నారు? సుమారు నెల రోజులుగా ప్రజలకు దూరంగా ఉన్న రేగా కాంతారావు ఇప్పుడు బయటకు వచ్చి నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది" అని విమర్శించారు. రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలు, నమోదైన కేసు విషయంపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఆయనపై ఉందని అన్నారు. ఆరోపణలు వచ్చిన తర్వాత ఇన్ని రోజులు ప్రజలకు దూరంగా ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. అయితే ఈ ఆరోపణలు, కేసుకు సంబంధించిన అంశాలు దర్యాప్తు పరిధిలో ఉన్నాయని, వాస్తవాలు సంబంధిత దర్యాప్తు ప్రక్రియలోనే తేలాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత స్థాయిలో వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా సరైన పద్ధతి కాదని ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. రేగా కాంతారావు గతంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, అనంతరం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ప్రస్తుతం అదే కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేయడం రాజకీయంగా విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. రేగా కాంతారావు రాజకీయ జీవితంలో ఆస్తులు, వాటి పెరుగుదలపై ప్రజల్లో ప్రశ్నలు ఉన్నాయని ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. వాటికి సంబంధించిన ఆదాయ వనరులపై ఆయన ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తన రాజకీయ గతాన్ని కూడా గుర్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కేసులు పెట్టించే వ్యక్తులు కాదని, తమ నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తే రాజకీయంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం ఇస్తామని ఇక్బాల్ హుస్సేన్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేయడాన్ని సహించబోమని హెచ్చరించారు. "రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు.. మాటల రాజకీయాలను కాదు. ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు రాజకీయ ఆరోపణలతో కాలం గడుపుతున్నారో ప్రజలకు తెలుసు. ర్యాలీలు, వ్యక్తిగత విమర్శలతో ప్రజల అభిప్రాయాన్ని మార్చలేరు" అని ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

సినిమా న్యూస్

బుధవారం - 26 - ఆగష్టు - 2026

## భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర నీటిపారుదల, ఆహార--పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**




కామారెడ్డి జిల్లా, ఆగస్టు 25 లోకల్ గైడ్రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా చేపడుతున్న భూ సేకరణకు సంబంధించి పరిహారం చెల్లింపు ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార--పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను



ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూ సేకరణ, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్ ఽ ఆర్), అటవీ అనుమతులు తదితర అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు.మంత్రి మాట్లాడుతూ, భూ సేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హతలను పరిశీలించి జిల్లాల వారీగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అర్హత కలిగిన భూ నిర్వాసితులు, భూ యజమానులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లింపుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని తెలిపారుఇంజనీరింగ్, రెవెన్యూ, నీటిపారుదల తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పరిహారం చెల్లింపుల కోసం సుమారు రూ.6 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నందున, అర్హత కలిగిన కేసులను గుర్తించి అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.భూ సేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి ప్రతి కేసుకు టోకెన్ నంబర్ జనరేట్ చేసి, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు. అర్హత నిర్ధారణ, పరిహారం చెల్లింపులు లేదా ఇతర సాంకేతిక, పరిపాలనా సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులు ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించి సమస్యలను వెంటనేపరిష్కరించుకోవాలని సూచించారు.నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని, పి.డి. ఖాతాల్లో అందుబాటులో ఉన్న నిధులను నిబంధనల ప్రకారం వెంటనే భూ యజమానులకు చెల్లించాలని ఆదేశించారు.భూ సేకరణ, ఆర్ ఽ ఆర్, అటవీ భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించి అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాల వారీగా భూ సేకరణ పురోగతి, పరిహారం చెల్లింపులు, ఆర్ ఽ ఆర్ చర్యలు, అటవీ భూములకు సంబంధించిన అనుమతులు, పెండింగ్ సమస్యలపై సమీక్ష నిర్వహించారు.కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, భూ సేకరణ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్

**7,437 పోలీసు ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**




కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలోని సివిల్, ఏఆర్, టీజీఎస్పీతో పాటు ఎస్పీఎఫ్, జైళ్ల శాఖ, ఫైర్ విభాగాల్లో సుమారు 7,437 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత సెమీ రెసిడెన్షియల్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. కోచింగ్లో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో రాత పరీక్షకు సంబంధించిన శిక్షణతో పాటు పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఉచితంగా ఫిజికల్ ట్రైనింగ్ అందిస్తామని తెలిపారు. అభ్యర్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తులు : పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 26 నుంచి 31వ తేదీ వరకు స్థానిక పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో నింపి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని తెలిపారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.సెప్టెంబర్ 6న స్క్రీనింగ్ టెస్ట్ : కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అర్హులైన, ప్రతిభావంతులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసేందుకు సెప్టెంబర్ 6న ప్రత్యేక స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ అర్హత పరీక్షను కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం, మణుగూరు పట్టణాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్క్రీనింగ్ టెస్ట్లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం, ఇతర పూర్తి వివరాలను అధికారికంగా మీడియా ద్వారా వెల్లడిస్తామని తెలిపారు.మరింత సమాచారం కోసం ఎస్బీ--2 ఇన్స్పెక్టర్ శ్రీనివాస్: 8712682013 నంబర్ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో కష్టపడి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఉచిత కోచింగ్ను ప్రతి అభ్యర్థి వినియోగించుకోవాలని సూచించారు.

## సీసీఐ పత్తి కొనుగోళ్లకు జిన్నింగ్ మిల్లులు సిద్ధం చేయాలి

**లక్ష్మీప్రియ కోటెక్ జిన్నింగ్ మిల్లును పరిశీలించిన డీఎంవో ఎంఏ అలీం**




ఖమ్మం జిల్లా, కారేపల్లి, ఆగస్టు 25 ( లోకల్ గైడ్ ) : పత్తి సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో సీసీఐ పత్తి కొనుగోళ్లకు జిన్నింగ్ మిల్లులను సిద్ధం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీం సూచించారు. మంగళవారం కారేపల్లిలోని లక్ష్మీప్రియ కోటెక్ జిన్నింగ్ మిల్లును ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లులోని యంత్రాలు, ఇతర సౌకర్యాలను పరిశీలించిన డీఎంవో.. పత్తి జిన్నింగ్కు అనువుగా యంత్రాలకు అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని మిల్లు యాజమాన్యానికి సూచించారు. పత్తి సీజన్ ప్రారంభమయ్యే నాటికి మిల్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లు యాజమాన్యం ఇటీవల మారిన నేపథ్యంలో కొత్త యాజమాన్యానికి సంబంధించిన ఓనర్షిప్ మార్పిడి వివరాలను కూడా ఎంఏ అలీం అడిగి తెలుసుకున్నారు. మిల్లుకు సంబంధించిన రికార్డులు, యాజమాన్య మార్పిడి ప్రక్రియపై అధికారులతో చర్చించారు. ప్రస్తుతం జిన్నింగ్ మిల్లులో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలను నిల్వ ఉంచినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం టెండర్ ద్వారా మొక్కజొన్నను విక్రయించడంతో టెండర్దారుడు లారీల ద్వారా బస్తాలను తరలిస్తున్నట్లు డీఎంవో దృష్టికి వచ్చింది. తరలిస్తున్న మొక్కజొన్న పంటపై నిబంధనల ప్రకారం మార్కెట్ ఫీజు వసూలు చేయాలని స్థానిక మార్కెటింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. రాబోయే పత్తి సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, జిన్నింగ్ మిల్లుల సన్నద్ధతపై అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. డీఎంవో వెంట సూపర్వైజర్ ఎన్. శ్రీనివాసరావు, సీహెచ్. లక్ష్మయ్య, ఎస్.కె. మున్వీర్ తదితరులు పాల్గొన్నారు.

## జన నాయకునికి అభిమాన హారతి.. ఘనంగా కొలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం --



పెద్దపెల్లి,ఆగస్టు,25::( లోకల్ గైడ్ ) బీసీ నినాదంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతానన్న కొలిపాక శ్రీనివాస్పెద్దపల్లి: బీసీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పెద్దపల్లిలో ఆయన అభిమానులు, అనుచరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెద్ద సంఖ్యలో అభిమానులు, యువత పాల్గొని శ్రీనివాస్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలపై తాజాగా వీడియో వార్తా కవరేజీ కూడా వెలువడింది.ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నినాదంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకుని రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తానని తెలిపారు.దొరల పాలనకు చరమగీతం పాడుతాంరాబోయే ఎన్నికల్లో ఆధిపత్య రాజకీయాలకు ముగింపు పలికి, బీసీలు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని శ్రీనివాస్ అన్నారు. అవసరమైతే ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగుతానని, ప్రజల ఆశీస్సులు, అభిమానుల అండతో ముందుకు సాగుతానని ప్రకటించారు.జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు రక్తదానం చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. తనపై అభిమానంతో కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభిమానులు, యువత, బీసీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు25(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. "ఎంబార్క్ 2కె26" పేరుతో మంగళవారం హనుమకొండలోని ఎంటీఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.కాలేజ్‌లో నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి , మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకటరాజం , పర్వతగిరి సీఐ రాజగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని ఈ సమయంలో సమయపాలన, క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్ణయించుకుని, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్ చైర్మన్ తీగల భరత్ గౌడ్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన దిశలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా కాలేజ్ యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి కాలేజ్‌కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి , డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్ , కోటిచింతల మమత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మళ్లింపుపై కఠిన చర్యలు

**సివిల్ సప్లైస్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**




పెద్దపల్లి,ఆగస్టు, 25: (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా,అక్రమ నిల్వ, మళ్లింపును అరికట్టేందుకు పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యలపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం, మళ్లించడం వల్ల వారికి నష్టం కలుగుతుందని సీపీ పేర్కొన్నారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించడం,నిల్వ చేయడం,ఇతర ప్రాంతాలకు తరలించడం, మళ్లించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులతోపాటు, వారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణాకు సహకరించే వ్యక్తులు, వాహనదారులు, నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాలు, సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచడంతోపాటు, అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,సివిల్ సప్లైస్ అధికారులు కె. శ్రీనాథ్ (డీసీఎస్‌వో), సంతోష్ సింగ్ (డీటీ, పెద్దపల్లి), ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టియూ ధ్యేయం.



లోకల్ గైడ్/తాండూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం పిఆర్టియూ మాత్రమేనని ఆ సంఘం నూతన అధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోబ్ర్యా నాయక్ అన్నారు.సోమవారం రాత్రి తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్లో పెద్దేముల్ మండల పిఆర్టియూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియూ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఉపాధ్యాయుల పక్షపాతిగా నిలిచి వారి సంక్షేమం కోసం అనేక రకాల ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.వో.) సాధించిన ఘనత పిఆర్టియుకే దక్కుతుందని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని అన్నారు. మాజీ అధ్యక్షులు పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ... నాయకుడిగా కాకుండా సేవకుడిగా ఉపాధ్యాయుల సేవలో తరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.సంఘం బలోపేతానికి సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ద్యావరి నరేందర్ రెడ్డి, బాకారం జైపాల్ రెడ్డి, మండల కార్యదర్శి బి. వెంకట్ రెడ్డి, అక్కమహాదేవి, మండల విద్యాధికారి నర్సింగ్ రావు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి పెద్దపీట**

**600 మంది మైనారిటీ మహిళలకు రూ.72 లక్షల విలువైన కుట్టు మిషన్ల పంపిణీ**

**60 మంది కాశ ముస్లిం లబ్ధిదారులకు రూ.36 లక్షల సబ్సిడీతో రాతి కటింగ్ యంత్రాలు**

**మైనారిటీల సంక్షేమానికి పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు.**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**





పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (లోకల్ గైడ్)పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్స్‌లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలను టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ తో కలిసి పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులే ప్రస్తుతం కూడా పనిచేస్తున్నప్పటికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు వేగం గణనీయంగా పెరిగిందన్నారు. గతంలో పెద్దపల్లి జిల్లాలో కేవలం 200 కుట్టు మిషన్లు మాత్రమే పంపిణీ చేయగా, పెద్దపల్లి పట్టణంలో 70 మిషన్లు మాత్రమే పంపిణీ చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఒక్కరోజులోనే 600 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలకు ప్రజా ప్రభుత్వంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ నియామకం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో కాశ ముస్లిం వర్గాలకు చెందిన 60 మంది లబ్ధిదారులను గుర్తించి, ఒక్కొక్కరికి రూ.60 వేల సబ్సిడీతో 60 రాతి కటింగ్ యంత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. వీటి మొత్తం సబ్సిడీ విలువ రూ.36 లక్షలు అని వివరించారు. అదేవిధంగా 600 మంది మైనారిటీ కుటుంబాలకు ఒక్కొక్కటి రూ.12 వేల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, వీటి మొత్తం విలువ రూ.72 లక్షలు అని తెలిపారు.మైనారిటీల సంక్షేమానికి పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో మైనారిటీల శ్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించామని చెప్పారు. పెద్దపల్లి పట్టణంలో కూడా మైనారిటీల శ్మశానవాటిక కోసం 8 గుంటల విలువైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పెద్దపల్లిలో షాదీఖానా నిర్మాణానికి కూడా స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.మైనారిటీ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, స్థానిక కౌన్సిలర్, మైనారిటీ మత పెద్దలు, పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, సంబంధిత అధికారులు, మైనారిటీ సోదరులు మరియు కాంగ్రెస్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.మొక్కలు నాటిన రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలను నాటిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలను నాటే విషయంలో అలాగే మొక్కల పంపిణీ విషయంలో పలు సూచనలు సలహాలు అందించి పూర్తి స్థాయిలో మొక్కల సంరక్షణ చేసి వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వ విప్ విజయరమణ రావు ఆదేశించారు. అలాగే మొక్కల పెంపకం వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు రికార్డు చేసుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\